Regd. No. H 18 విడిప్రతి 30 పైసలు శుక్రవారం 9-3-73

నూతనంగా
అధునాతనంగా
రోజ్ ల్యాండ్స్
(కె. గ. ఆర్. పెడ్ సమీపంలో)
పట్టణమధ్యంలో, అన్నిటికీ అందుబాటులో- విశాలమైన మొజాయిక్ ఫ్లోరింగ్ పోయింటుగల వసతి గదులు. ఒక్కవరకు ఒక్క ఫుల్హాయి!

జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు
సంపుటి 45 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 9

10-3-73 శనివారంనుండి
నెల్లూరు శ్రీలీలామహల్ లో
CREATURES THE WORLD FORGOT
భేతాళ భూలోకం (కలర్)
జాలి ఎట్ వలి బిన చిత్రం వది లక్షల సంవత్సరాలకితం మానవ జాతి ఎట్లు వుండేది యీ చిత్రంలో చూడండి. భూకంప చిత్రీకరణ ప్రత్యేకత

ప్రతిపక్షాలూ చీలిపొయ్యాయి!

ఫిబవరిలో రాజీనామా ఇస్తానని శపథం చేసిన శ్రీనివాసులురెడ్డి మార్చికి మారిపొయ్యాడు!

రాష్ట్రం తెస్తారా?
ఉత్తచేతుల్తో వస్తారా?

(మా రాజకీయ పరిశీలకుడు)

'ఢిల్లీకి పోను పోను' అని భీష్మించుకొని వుండిన మహోద్యమ నాయకుడు బి. వి. సుబ్బారెడ్డి హైదరాబాదులో కాలు కాదు గదా ప్రవేశించినా మొండితనన్ను శపథానికి నీగం వేసి, బేగంపేటలో విమానమెక్కి ఢిల్లీకి పోనే పోయాడు. తిరిగిపోయినతర్వాత అక్కడినుండి 'ఆంధ్రకు పోను పోను' అని హఠం వేసుకొని కూచున్నారు. ఢిల్లీదేవుళ్ళ [illegible] దేయదే ఆంధ్రకు ఏముఖం పెట్టుకొని వెళ్ళేది?- అంటున్నాడు. ఇక్కడ 'దిగిరాను, దిగిరాను దివినుండి భువికి' అన్న ధోరణితో సాక్షాత్తూ ప్రధానితో తప్ప. అంతకుతక్కువ మనుషుల్తో వస్తే మాట్లాడ్డానికి, కన్నెత్తి చూడ్డానికి కూడా తయారుగా లేనని డంబాలు పలికి, అక్కడ కంటికి కనిపించిన దిల్లీదేవుళ్ళందరికీ వందనాలు చెల్లిస్తున్నాడు! చవాన్, ఎస్.డి. శర్మ, ఫక్రుద్దీన్‌లైతేసరే, ఎట్లాగో సరిపెట్టుకోవచ్చు; కాని ఆంధ్రకు వచ్చి, ఉద్యమ మీద 'అవాకులు చెవాకులు' పేలిన మిర్ధాతో కూడా మాట్లాడాడంటే! కేంద్ర మంత్రి పదవి తీసుకొని 'ద్రోహంచేసిన' కొత్త రఘురామయ్య యింటికెళ్ళి పరామర్శించివచ్చాడట. ఇందిరమ్మతో సగ్గా అరగంటైనా మాట్లాడకపోయినా బ్రహ్మానందరెడ్డితోనైనా బయటికి వచ్చాడు. ఆమె ఎంతకాలం పదవిలో వుంటే అంతకాలం ఢిల్లీలో కాచుకొని వుండగలనని చెప్పి వచ్చాడు.

అది ఢిల్లీకథ; ఇక యిక్కడ కథకూడా కసకందాయంలో పడింది. సుబ్బారెడ్డి ఢిల్లీయాత్ర ఉద్యమనాయకుల్లో చీల్చిన చీలికను మరింత పేలికలు చేసింది. తెన్నేటి, లచ్చన్న [illegible]. శ్రీనివాసులురెడ్డి, సి.వి.కె. రావు వర్గం దారు. బ్రహ్మానందరెడ్డిగారి జన్మస్థలమైన నరసారావుపేటలో పుట్టిన ఐక్యకార్యాచరణ సమితి [illegible] మిట్టకు ప్రయాణం కట్టింది. కాంగ్రెసు, కాంగ్రెసేతర నాయకులు మెత్తమెత్తగానే దుమ్మెత్తిపోసుకున్నారు.

అంతవరకే అయితే ఆశ్చర్యపడాల్సిందేమీలేదు. ఇది ఈ నాడు కాకుంటే రేపైనా జరగకతప్పదని రాజకీయ పరిశీలకులెవ్వరో ఊహించారు. కాని ఇప్పుడు ముక్కుమీద వేలు వేసుకొనేట్లు చేస్తున్న కథ ఆంధ్ర రాష్ట్ర కార్యాచరణ సంఘంది! లచ్చన్న, శ్రీనివాసులురెడ్డి పీఠికెక్కి ప్రమాణాలు చేసుకొంటున్నారు. అధికారికంగా ఆంధ్రరాష్ట్ర కార్యాచరణ సంఘం రెండుగా చీలిపోకపోయినా, అంతపనీ జరిగిపోయింది. శ్రీనివాసులురెడ్డి, సి. వి. కె. రావు, గజ్జెలం గంగాధరరెడ్డి వగైరాలు వచ్చి 'ఆంధ్ర మహాసభ'ను ఆశ్రయించారు. ఉద్యమం పిల్లెత్తుకపోయింది; ఇప్పటి గుంపులాటలు ముందుకొచ్చి కూచున్నాయి.

'ఆంధ్రరాష్ట్ర కార్యాచరణ సంఘ వ్యవహారాలను సమీక్షించడానికి,

— కొరవ 4 వ పేజీలో

ఉద్యమం నీరసించడానికి నాయకులే కారణం!

(మా హైదరాబాదు విలేఖరి)

సుప్రీంకోర్టు తీర్పుతో ప్రారంభమయిన ముల్కీ వ్యతిరేక ప్రభంజనం వేర్పాటు ఉద్యమం తపానగా చెలరేగి ప్రధాని ఇందిర నాయకత్వంపై మెరుపుదాడిగా పరిణమించింది ఎంత వాస్తవమో, ఎంత కాకూడదనుకున్నా నీర్సుకారిపోయే స్థితికి రావడానికి కారణాలు ఏమిటి అని ఆలోచించాల్సిన, విమర్శించుకోవలసిన సమయం ఆసన్నమైంది.

ఆంధ్రరాష్ట్రం ఈ ఉద్యమం ఫలితంగా వచ్చితీరాలని కలలుగన్నదెవరు? వాళ్ళు చేసిందేమిటి? యీ ప్రశ్నలకు సమాధానాలు ముందు శోధించాలి. అటు తెలంగాణా ఉద్యమంలోగాని ఇటు శాంతిమార్గాలలో ఉద్యమం నడవడంలోగాని అనుభవంలేని విద్యార్థులు, యువకులు. వారికి గల సంపత్తి ఉత్సాహశక్తి; దానిని వివేకంగా నడపగల సంఘటిత శక్తి లేదు.

ఉద్యమం శక్తిసామర్థ్యాల ఒకేతీరున నడవలేకపోవడానికి కారణం బహునాయకత్వం, గతితప్పిన మతులుగల వృద్ధ నాయకత్వం. దేశం ప్రసాదించిన నాయకుడుగా అభివర్ణించబడిన శ్రీ బి.వి. సుబ్బారెడ్డిగారు ఏ రెండు చోట్ల ఒకేమాట చెప్పిన పాపాన పోలేదు. అమావాస్యకు, పౌర్ణమికి ఆయన రాగం ఆలాపన మారుతూనే వచ్చింది. బహుశ పెద్దతనంలో వచ్చిన మహా నాయకత్వం ఆయన్ను ఉక్కిరిబిక్కిరి చేసివుంటుంది. అందుకనే ఊరూరును ఆయన తనపాట చరణాలుమార్చి రాగమాలికలు ఆలాపించారు. కర్నూలులో తన సహచర మంత్రులు తమ వ్యక్తిగత హోదాలో ఢిల్లీవెళ్ళినా అభ్యంతరంలేదని, తన వెళ్ళేనికి తమ అనుమతికో వారు వెళ్ళలేదన్నారు. చిత్తూరులో డి. ఎమ్. కె. వంటి సుశిక్షితమైన పార్టీలేదని, మద్రాసులో దానితో తమకేమీ సంబంధంలేదన్నారు. అదేవిధంగా మరొక కాంగ్రెసు వేర్పాటు నాయకుడు నరసారావుపేటలో కాసురెడ్డి ప్రభృతులు ఢిల్లీ వెళ్ళవచ్చునని వాదించి తర్వాత వారు వెళ్ళడం తప్పని అన్నారు. ఎవరో అన్నారు రంగాగారిని తనతర్వాత ఉద్యమ నాయకుడుగా సుబ్బారెడ్డి అభిషిక్తుణ్ణి చేశాడని!

పోతే కాంగ్రెసేతర నాయకులకూడా తక్కువవాళ్ళుకాదు- వచ్చిపూర్తిచేసుకున్న లచ్చన్న మద్రాసులో ఆంధ్ర ప్రదేశ్ సర్వ స్వతంత్రరాష్ట్రం అవుతుందని చెప్పింది, విజయవాడలో కార్యాచరణ సంఘంలో తను అలా చెప్పలేదని బుకాయించాడు. అక్కడ కరుణానిధికి నచ్చినట్లు మాటాడాడు; ఇక్కడ జనసంఘానికి కావల్సినట్లు సమాధానం చెప్పాడు. ఎందుకంటే జన సంఘ నాయకుడు వాజ్‌పాయ్ రెండు రోజులు ముందుగానే గుంటూరు, విజయవాడ సందర్శించి, ఉత్తరదక్షిణ భారతాలు వేరవుతాయి, సర్వ స్వతంత్ర రాజ్యం అనే నినాదాలు మిగతావారి సానుభూతి పోగొట్టుకోవడానికి కారణాలు కాగలవని అన్నాడు. వేర్పాటు ఉద్యమంలో ముఖ్యుడుగావున్న శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులరెడ్డికూడా గుంటూరులో "కాంగ్రెసువారికి ఇష్టంలేకపోతే కాంగ్రెసు వారు విడిపోవచ్చునని శ్రీ లచ్చన్న అనడం శ్రావ్యంకాదని; ఎవరున్నా, ఎవరు లేకపోయినా తాను, శ్రీ తెన్నేటి విశ్వనాథం వుంటామనడంతో ఐక్య కార్యాచరణ సంఘంలోని ఇతర నాయకులపై ప్రజల్లో అపోహలు కలుగజేస్తున్నారని దొంగలుగ సృష్టిస్తున్నారని" ఆరోపించాడు. పదేసు డెభ్భైఏళ్ళ వయోవృద్ధు శ్రీ తెన్నేటి తన ఉద్యమంలో ప్రతిఫలించడంతోనే ఆంధ్ర రాష్ట్రం వస్తుందన్నారు; తన్నుతిరిగినదే ఆంధ్ర రాష్ట్ర అవతరణ చూడడానికి అన్నాడు. మరి విశాలాంధ్ర అవతరణవాదు యీయన ఏమైనట్లు?

యువశక్తి రక్తాన్ని ధారపోసి వచ్చెత్తున, ఆకాశం ఎత్తున నిర్మించిన ఉద్య

—కొరవ 4 వ పేజీలో

ప్రథమవార్షికోత్సవ శుభాకాంక్షలు

అతిథి మర్యాదలకు పేర్గాంచి, వారి వారి రుచులకుతగినట్లుగా అనేకరకములైన వంటకములతో, కోరినన్ని చపాతీలతో, పూరీలతో (భోజనముతోసహా) యివ్వబడుచున్న నెల్లూరుపట్టణములో ఏకైక ఉత్తమతరగతి భోజన హోటలు.

సరిగా 24.3.73 తేదినాటికి ఒక సంవత్సరందాటి రెండవ సంవత్సరములోకి ప్రవేశించుసందర్భమున యిదే మాశుభాకాంక్షలు.

ఇంత చిన్నవయస్సులోనే మీ అందరి ఆదరాభిమానములు సంపాదించి పురోభివృద్ధిగాంచిన భోజనహోటలు.
మమ్ములను యథాప్రకారముగా ప్రోత్సహించి పురోభివృద్ధికి తోడ్పడుదురని ప్రథమ వార్షికోత్సవసందర్భమున ప్రార్థించుచున్నాము.

పూర్ణ లాడ్జి

K. PRABHAKAR RAO, B. COM.
Managing Partner.

బ్రాహ్మణ భోజనహోటలు, నెల్లూరు.

☆ జమీన్ రైతు ☆

శ్రీ పరీధావి ఫాల్గుణ శుద్ధ పంచమి శుక్రవారం 9-3-73

ఒరిస్సా పరిణామం

ఒరిస్సాలో రాష్ట్రపతిపాలన ప్రవేశపెట్టబడింది. రాజీనామా యిచ్చిన ముఖ్యమంత్రి శ్రీమతి శతపథి నేవో అమలు జరపబడింది. దీని పరిణామాలను గూర్చి భిన్నాభిప్రాయంలేదు; ఎవ్వరూ ఎక్కడా వుండరు.

రాష్ట్రపతిపాలన రాజ్యాంగరీత్యా చెల్లుతుందో లేదో పండితులు తేల్చవలసిన సమస్య. కాని ఒకపార్టీ శాసనసభలో మెజారిటీ కోల్పోయి, మరొకపార్టీ మెజారిటీ చూపినప్పుడు, ప్రభుత్వనిర్మాణానికి ఆపార్టీని ఆహ్వానించాలనేది సామాన్య ప్రజాస్వామ్య సూత్రం. ఒరిస్సాలో ఆ అవకాశం నిరాకరించబడింది. అది నిస్సందేహంగా ఆక్షేపించవలసింది, నిరసించవలసిందీ. ఆ విషయంలో భిన్నాభిప్రాయాలకు తావులేదు.

కాని కేవలం రాజ్యాంగసూత్రాలు, ప్రజాస్వామ్య సాంప్రదాయాలేకాకుండ, ఇటువంటి సన్నివేశాలొచ్చినపుడు, వాస్తవిక దృష్టితోకూడా సమస్యను పరిశీలించవలసిన అవసరం ఎంతగానో వుంటుంది. ప్రతిరాష్ట్రానికి ఒకే సూత్రాన్ని వర్తింపచేయడం సమంజసంగా వుండదు. ఏ రాష్ట్ర పరిస్థితులనబట్టి, ఆ రాష్ట్ర సమస్యను పరిశీలించడం, నిర్ణయించడం సముచితం. సాధారణంగా అధికారంలో వున్నపార్టీ పదచ్యుతమైనప్పుడు, తన ప్రత్యర్థులు అధికారానికి రాకూడదని కోరుకోవడం సహజం. కాని కేంద్ర ప్రభుత్వాధినేతలు, రాజ్యాంగాధినేతలు సముచిత మార్గమేదో నిష్పాక్షికంగా నిర్ణయించుకోవలసి వుంటుంది. పదభ్రష్టులైనవారి అభిప్రాయంతో ఏకీభవించి వ్యవహరిస్తే, దానికి అడ్డుచెప్పకాగ, దిన ఓటు మిగిలేది ప్రజాభిప్రాయమే. ఒరిస్సా విషయంలో- పార్లమెంటు సభ్యుల అభిప్రాయమే ప్రజాభిప్రాయంగా పరిగణిస్తే- అది రాష్ట్రపతి నిర్ణయానికి వ్యతిరేకమనే చెప్పాలి.

దిగిపోయే ముఖ్యమంత్రి అభిప్రాయానుసారం ప్రెసిడెంటుపాలన ప్రవేశపెట్టడం ఒరిస్సాలో నేకొత్తకాదు; ఈరాష్ట్రానికి సంబంధించి దిగమింగ కష్టమైన విశేషం ఒకటుంది. కొత్తకాంగ్రెసుకు ఈరాష్ట్రంలో మెజారిటీ లేనిదశలో బిజూ పట్నాయక్ గారి ఉత్కళ కాంగ్రెస్‌ను, కొందరు స్వతంత్రపార్టీవారిని ప్రలోభపరచి, ఎరవేసి పార్టీమార్పించి, కొత్తసంకీర్ణం ఏర్పరచింది, మంత్రిపదవులు ఆశచూపి, కొత్తకాంగ్రెస్ అధికారానికి రాగలిగింది. అంటే అనతికాలంలోనే అధికారాన్ని హస్తగతం చేసుకొంది. మిగిలిన అందరు కాంగ్రెస్‌వారి కలగూరగంప మెజారిటీ మంత్రివర్గ నిర్మాణానికి అర్హమైనదైనప్పుడు; ఆనాడు పట్నాయక్‌గారి పంచహార్ల ప్రాయపు ప్రగతిపార్టీ అధికారాన్ని పొందుటకు అర్హం కాకుండా ఎట్లా పోతుంది? కేంద్ర ప్రభుత్వం పక్షపాతంతో వ్యవహరించిందనే అపవాదులకు గురికావలసిరావటం సహజమే! అతుకులబొంతలాగా, మరొకటి కానీ మెజారిటీ సభ్యులను ప్రత్యక్షంగా గవర్నరుముందు హాజరుపరచినపుడు, ప్రభుత్వం ఏర్పరచుటకు వారికున్న హక్కును గవర్నరు కాదనడం అన్యాయమే అవుతుంది. శాసనసభలో బలాబలాల పరీక్ష జరిగేవరకు, వారిప్రభుత్వానికి అవకాశం కల్గించినంతమాత్రాన ఏంకో గౌరవప్రదంగా వుండేది. ఆమాత్రం ఉదాత్తంగా వ్యవహరించలేక పోతున్నారు మన పాలకులు!

వాస్తవదృష్టితో పరిశీలిస్తే- అధికారం కొరకు సర్దుబాటై తయారయ్యే వ్యక్తుల, పార్టీలవల్ల ప్రజలకుగాని, ప్రజాస్వామ్యానికిగాని, సత్పరిపాలనకుగాని తీరని చెడ్డే జరుగుతున్నదితప్ప మంచి జరగడంలేదు. ఆశయాలు, విధానాలు లేనివారు; భిన్నమార్గావలంబులైనవారు అధికారంకొరకు ఏకమౌతుండటంతోనే అది అవాంఛనీయ మైత్రి స్పష్టమవుతుంది. అధికారాన్ని ఎట్లా నిలుపుకోవటమనేది తప్ప, ప్రజాసమస్యలను ఏ విధంగా పాటుపడదామా అనే ఆలోచనే వారికివుండదు. అటువంటి ఆలోచనకు వారికి స్థిమితం కూడా వుండదు. అధికారాన్ని నిల్పుకోవడానికి, పదవులను కాపాడుకోవడానికి ప్రభుత్వాన్ని తాకట్టుపెట్టడానికైనా వారు సందేహించరు. నీతి నియమాలకు పూర్తిగా తిలోదకాలు వదలందే, ప్రభుత్వానికి ప్రమాదం లేకుండా చేసుకోవడం సాధ్యంకాదు. అంత దిగజారినా, అంత తిప్పలుపడినా, ప్రభుత్వంలోని పార్టీలు వ్యక్తులు ఎక్కువకాలం ఐక్యంగా వుండలేరు; ప్రభుత్వాన్ని నడపలేరు. 1967 ఎన్నికల తర్వాత అనేకరాష్ట్రాల్లో ఇది రుజువైంది. శ్రీమతి శతపథి ప్రభుత్వ పతనంకూడా ఈ సత్యాన్నే రుజువు చేస్తుంది.

ఇక ఒరిస్సాలో ప్రత్యామ్నాయ ప్రభుత్వ నిర్మాణానికి ముందుకువచ్చిన పట్నాయక్‌గాని, హరికృష్ణ మెహతాబ్‌గాని, లేక తక్కినవారుగాని అప్రతిష్ఠపాలైన రాజకీయ నాయకులు, అవకాశవాదులైన మాజీకాంగ్రెస్ నాయకులు, స్వార్థానికి పేరుపొందిన మంత్రిపాలకులు. పట్నాయక్ ఉత్కళ కాంగ్రెసును స్థాపించాడు; దాన్ని రద్దుచేసి కాంగ్రెస్‌లో కలిసాడు; మళ్ళీ ప్రత్యేకపార్టీని పునరుద్ధరించాడు; ఇప్పుడు ప్రగతి పార్టీలో విలీనం చేశాడు. హరికృష్ణ మెహతాబ్ అనేక అధికారాలుమారి అవినీతి ఆరోపణలతో నిలువలేకుండాపోయిన ఒక ప్రతి కాంగ్రెస్ అగ్రనాయకుడు. స్వతంత్రపార్టీ, ఫార్వర్డ్ పార్టీల ఐక్యత సంగతి అందరికీ తెలిసిందే. వీరందరు కలిసి ప్రగతికి ప్రోదిచేస్తామంటే నమ్మే

ఆ నేతలకెవరికి ఇటువంటి నీతి అధికారోద్యమవంటి ప్రజను కాదు పదుగద్దెలకు అప్పజెప్పామే అవుతుంది. ప్రజలు రాజకీయనాయకులతో- వారు ఎవరైనా, ఏ పార్టీవారైనా సరే- వారి అవినీతిపాలనతో రోసిపోయి వున్నారు. రాజకీయవాదుల పాలన పోయి, గవర్నరు పాలన రావడం వారికెంతోహాయి అనిపిస్తున్నది. ఒరిస్సా పరిణామాన్ని మేమీదృష్టితోనే పరిశీలిస్తున్నాము; ఆ రాష్ట్రంలో గవర్నరు పాలనను ఈదృష్టితోనే సమర్థిస్తున్నాము.



వివాహమునకు—ముందు—వెనుక పోయిన యవ్వనమును తిరుగాపొందండి.

మీవ్యాధి వికటమైనను దిగులుపడవద్దు. పురుషత్వ తక్కువ ఇంద్రియ బలహీనత, బాల్యంలో వృద్ధత్వం, స్వప్నస్ఖలితం శరీర బలహీనత, అజీర్ణం, మలబద్ధకం, శీఘ్రస్ఖలితం మూత్రంలో ఇంద్రియం కలిసిపోవుట, నరముల బలహీనత, వివాహమైన తర్వాత, నిరుత్సాహం కలుగుట యిటువంటి గుణములు గలవారు శృంగార రహస్య నిపుణులైన డా. సూరజ్ చౌదరి గారిని సంప్రదించండి.

సూరజ్ చౌదరి డిస్పెన్సరి కో-ఆపరేటివ్ బ్యాంకు ఎదుట (మదీనా వాచ్ కంపెని ప్రక్కన) 16/112, ట్రంకురోడ్డు—నెల్లూరు

★ ★ ★ జ న వా ణి

కళాతపస్వి చంద్రశేఖరం

మేకప్ మర్మయోగి శ్రీ వైద్యుల చంద్రశేఖరం మన నెల్లూరీయుడు. నెల్లూరులో పుట్టి, పెరిగి, చదువుకొని, ఉద్యోగం చేసినవాడేకాక తన నాటకరంగ జీవితానికి తొలినాంది పల్కిందికూడా నెల్లూరులోనే. ఆ రోజుల్లో చంద్రశేఖరం తెలుగు, ఇంగ్లీషు నాటక ప్రదర్శనలు ఉత్తమస్థాయిలో ప్రదర్శించి ఆనాటి ప్రేక్షకులకు ఉత్సాహం కల్గించేవారు. మోనో యాక్టర్‌గా దేశమంతా పర్యటించి, తాను పరిపూర్ణత సాధించిన ఆ కళను వివిధ రాష్ట్రాల్లో ప్రదర్శించి కళాభిమానుల ప్రశంసలకు పాత్రుడైనాడు. దేశంలో అగ్రశ్రేణి కళాకారులుగా గర్తింపబడిన మహామహులెందరో చంద్రశేఖరం కళావైదుష్యానికి ముగ్ధులైనారు.

నాటకరంగ చరిత్రలో చంద్రశేఖరం ఒక కొత్త అధ్యాయాన్ని ప్రారంభించాడు. వినోద నాటకోద్యమాన్ని ప్రారంభించి పట్టణాల్లో పల్లెల్లో వినోద ప్రదర్శనలిచ్చాడు. టూరింగ్ థియేటర్ నెలకొల్పి నగరాల్లో కార్మికులకు, విద్యార్థులకు, ఉద్యోగులకు వినోదాన్నందించాడు; పల్లెల్లో పాటకజనాన్ని కడుపుబ్బ నవ్వించాడు. నాటకకళ సామాన్యజనంలోకి తీసుకపోవడంలో చంద్రశేఖరం చేసిన కృషి అనుపమానమైంది.

దశాబ్దాల్లో ప్రఖ్యాతపురుషులెందరో వేషధారణ చేసికొని వేదికమీదికి వచ్చి ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేయడం చంద్రశేఖరం ప్రత్యేకత. బహుశా ఈ కళను మరెవ్వరూ చేపట్టలేదేమో; చేపట్టలేరేమో! సాంస్కృతిక పర్యటనల్లో ఆంధ్రుల ప్రతినిధిగా రష్యా, చైనా దేశాలకు వెళ్ళి వారి కళను ఆకళింపుచేసుకోవడమేగాక తన ప్రతిభనుకూడా ప్రదర్శించాడు.

ఈ కళాతపస్వి నెల్లూరీయుడుకావడం మనకు గర్వకారణం. ధనార్జనకు అవకాశాలున్నా కళకే అంకితమై సామాన్య జీవితం గడుపుతున్న చంద్రశేఖరం నాటకరంగానికి 44 సంవత్సరాలుగా మహనీయమైన సేవ చేస్తున్నాడు. 69 ఏటకూడా తరగని ఉత్సాహంతో నాటకరంగ అభివృద్ధికోసం 'రంగజ్యోతి' అనే మాసపత్రిక నడుపుతున్నాడు.

దేశవ్యాప్తంగాను విదేశాల్లోను యింత ఘనకీర్తి గడించిన చంద్రశేఖరంకు పుట్టినిల్లయిన నెల్లూరు తగిన గుర్తింపురాక పోవడం విచారకరం – అని నేను, నా మిత్రులు భావిస్తున్నాము. నెల్లూరులో చంద్రశేఖరంకు తగురీతి సన్మానించి, మనకు ఆయన తెచ్చినకీర్తికి మనం కృతజ్ఞత చెప్పుకోవాలి. ఆయన్ను అభిమానించేవారు, ఆయన కళను అభినందించేవారు ఒక సంఘంగా ఏర్పడి, సన్మాన సన్నాహాలు చేయడం అవసరము. ఈదశలో ఆయనకు ఒక నిధిని బహూకరించడం సముచితమని మేము అభిప్రాయపడుతున్నాము. ఈ ఆలోచన కార్యరూపం ధరించడానికి నెల్లూరు పెద్దలు పూనుకుంటే మా సంపూర్ణ సహకారం అందచేయగలము.

హైదరాబాదు —పి. బాబులు రెడ్డి
అడ్వకేటు

▲

వ్యవసాయ కూలీలు— దుర్భర జీవితాలు

వ్యవసాయ కూలీల దుర్భరజీవితాలను, పాలేర్ల జీతభత్యాలను గూర్చి 'జమీన్ రైతు' (ఫిబ్రవరి 16) విపులంగా వివరించింది. ఆ వాస్తవాలు ప్రభుత్వం పరిశీలించి, తగు చర్యతీసుకొంటేనే పేదజనానికి న్యాయం చేకూర్తుంది.

పాలేర్లకు రెండుపుట్లు యిస్తున్నట్లు వ్రాశారు. కాని చాలాగ్రామాల్లో పెద్ద,చిన్న భూస్వాములు పాలేర్లకు నెలకు 1½ తూముల ధాన్యం పిడిముంతతో యిస్తున్నారు అదికూడా తరుగు కాలు వడ్లు కలిపిస్తూ; మళ్ళా యినాలి యిస్తారు.

సంవత్సరానికి 10 తూములు పెట్టిండి అని యిస్తారు. ఎప్పుడైనా పాలేరుకు అవసరమై అసామిదగ్గర అప్పుచేస్తే అప్పు పూర్తి సంవత్సరమైతేనే చెల్లిందుకానేది. లేక ఏ 10 నెలలో, 11 నెలలో పనిచేసి విడిపోతే 10 తూములు పూర్తిగా మినహాయించేస్తున్నారు. పనిచేసినంతకాలానికి లెక్క కట్టియివ్వడంలేదు. వారికి మాత్రం ఖర్చుతంగా రాబట్టుకొంటారు.

ఇట్లా బాధలు లెక్కలేనన్ని ఎదుర్కొంటున్నారు వ్యవసాయ కూలీలు.

మోమిడి ఎం వెంకటరత్నం

శివారెడ్డి పద్యాలు

ఊటుకూరు ఉషారాణి

పొయ్యి బస్తా కూడిపూడి భోగాలాన్ని
చూచివచ్చి పండి కాపుకోని
నగమ ప్రొద్దుదాక, సద్యాముతో రాత్రి
వంటుగాలి, చెబుకు మాటవాళి!

వేంకొలదిక్రింగల వేసాంత సత్యమ్ము
మాపుచేసి నిలుపదోపుడోసె
నిత్యసూత్రమైన నృత్యమ్ముగానుండి
హావభావములను అభినయించె!

రాణి మద్దుకనరు బాలించ మతియుషా
కన్ను రూపురేఖ కనులగాంచి
శుక్రవారపు పూటతూగు అబ్బాయిలు
పరికినారు పెదవి కొరికినారు!

అన్నిపడిగినోట్ల అస్త్రసన్యాసమ్ము
చేసినోట్ల నేని మోనపాయ్య
'ఉష'ను బాపి అడ్డె వ్రాహాలలాగను
త్రాగి నాటుసార తూగినారె!

చట్టి పూలజడలో, బొట్టుకాటుకపెట్టి,
కూడిపూడి 'శర్మ' కోకగట్టి
స్టేజిమీదకొస్తె చిరునవ్వు వొలికిస్తె
శేష అడమగకు తెలియరాదు!

అర్థరాత్రివేళ అరద్దుడెంచేసి
చెప్పు-నిదేదో జేసిపోతె
కలలో, కాంపురి కన్యాలామమ్మ
పడ్డబాధ సెపితె చెడ్డగాద!

అంతులేని బాధ అనాము బరువులు
పాన్పుమీదబోసి పడి బిట్టా,
చుట్టుప్రక్కలము చూస్తూరుకున్నారు
పాలమారు పొయ్యి పాలకరీరు!

కన్నబిడ్డలైతె కన్నీరు పెడతారు
దిక్కులొస్తె ఎన్నొ మ్రొక్కుతారు
దేశ తలకు, గింత గుర లెదుకుతుందో?
పొరుగుపొరుగ, గుండె తాగ కలిక!

మచ్చుమ దబల్లి మన్నేసుమ్ము గాలిలో
పనురుకట్టుగట్టి పట్టుకొచ్చి
అప్పగి చెతెప్పు అంరద్దు సలి చిత
రేళ వొక్కమట్లా జెప్పుకొట్టా!

పాటగాడి పైన పన్నీరు చల్లిస్తె
పలకరిస్తె పేరు పలకలోస్తె
బొట్టుకోరు మోవి అన్నుమిగతపాలు
పట్టుకోరు కొంగు పాకక్రద!

ఆర్తి తెచ్చబల్ల అమ్మా ఉషారాణి!
పాటకాడి కీలు మీకిబల్ల
తీసికొచ్చె పైన పాతెయ్యి పోశింది
మంచిసిల్కు, గాంధ మత్తు గద్ది!

ఆ యుషాకన్య సుకుమారి ఆ పొయారి
గుంజు మిడిమిరి అరద్దు పిసుకు చెస
గడి పసుపుకెవ దామొట్టమొదట శాస్త్ర
పెట్టుబాధిచె అంట ద్దదొట్టరుబాట!

మలోమాట చెట్టి పంగవాడు బాధిస్తె
యౌను కాదనచ్చు అదమాపి,
అడమనిపెట్టి అమర్దభాపిస్తె
ఎవడు వీ మొగోడు యెదురురుకుణ?

వల్లావేసుకుంది యెల్లాగా అంరద్దు
మనసదోచుకుంది మకరగాగ
దేసుకుంగి, లాస్ట్ ఆసీట అకట్టా
మొదయింది, గటరె దయింది!

పెట్టెదీసుకొని బెంగాళ చేషన్న
ధనము దిరంలో పతిలిచేసి
పూరుచేరి తెల్లారి, లానూపోను
స్వంతడబ్బు వ్యయము కొంత నయము!

మనుపువాలలేదు ముందుకొచ్చేసింది
నాటపురము పేరు పూటకూడు
నాగరీకము ఉనికిబోద్దు యీనాడు
దారిపాడును ఎన్ని కారలైటు!

బలాదిలేహ్యం

నరముల బలహీనత, నిస్సత్తువ, గుండె దడ, బ్లడ్‌ప్రెషరు మొ॥ పోగొట్టి, బలము రక్తవృద్ధి, వీర్యవృద్ధిని కలిగించును.
400 గ్రాముల సీసా రు 11-25 లు
200 గ్రాముల సీసా రు 6-00 లు
అన్ని మందుల షాపులలో దొరకును.

జనార్దన ఆయుర్వేద నిలయం.
కలువాయ (పోస్టు), నెల్లూరు (జిల్లా)

జమీన్ రైతు

సంవత్సరం చందా	రు 16-00
6 మాసములకు	రు. 9-00
విడిప్రతి	రు. 00-30

గ్రామీణప్రజలను ఇబ్బందిపాల్జేయవద్దు!

ఆంధ్రుల చిరకాలలక్ష్యం ప్రత్యేకరాష్ట్ర సాధన. అందుకు నిరాఘాటంగా నిరవధికంగా ఉద్యమం సాగాలి. అలాగే ఉద్యమ విధానాలు, మార్గాలు నాగరిక ప్రపంచం ప్రశంసించేటట్లు, సహించే విధంగావుండాలి. కార్యకర్తలు అందరి విశ్వాసానికి పాత్రులు కావాలి.

ప్రత్యేకాంధ్రోద్యమ నాయకుల్లో కొందరు కొన్ని సందర్భాల్లో క్రమశిక్షణా రాహిత్యంతో, సరియైన నాయకత్వం లేకుండా, ఆలోచనా రహితంగా, ఎవరిపాటికివారు తమకుతోచిన విధంగా వ్యవహరిస్తూ, గ్రామీణప్రాంతాల్లో ప్రజలదైనందిన జీవితాలకు విఘాతం కల్గించడం శోచనీయం. ఈ ప్రజోద్యమంలో అన్నివర్గాల ప్రజలూ పాల్గొంటున్నారు; ఈ ఆందోళన సంఘటనలను వేరువర్గాలకు ఆపాదించే ప్రయత్నమూ జరగలేదు.

కొంతమంది ఉద్యమకారులు బహిరంగ సభలకు హాజరుకాలనే నెపంతో, దూర ప్రయాణీకులను తీసుకొచ్చే బస్సులను తమ యిష్టానుసారం, తమ ఆవేశానుసారం నడిపించి, మార్గమధ్యంలోనే ప్రయాణీకులనుదించి బస్సులను వెంటతీసుకొని సభ జరుగుతున్నచోటుకు తీసుకెళ్ళడం జరుగుతున్నది. ఇట్లా ప్రయాణీకులను దింపేసిన ప్రదేశాలలో హోటళ్ళు తదితర వసతులు లేక, వారి సామాన్లకు భద్రత లేక, నానా అగచాట్లకు గురిఅవుతున్నారు. బస్సు యజమానులు ఎటువంటి పరిస్థితుల్లోనైనా, ఎప్పుడు కోరితే అప్పుడు తమబస్సులను ఉద్యమకారులకు యివ్వడానికి సిద్ధంగా వున్నామని సభల్లో ప్రకటిస్తున్నా, ఉద్యమకారులు ఆ అవకాశాన్ని వినియోగించుకొని ప్రయాణీకులను యిబ్బందిపెట్టకుండా వుండటం శ్రావ్యం. దబాయింపులతో, బెదిరింపులతో బస్సులను మళ్ళించుకొనిపోవడం సబబుకాదు.

ఉద్యమనాయకులు దీర్ఘకాల పోరాటానికి సన్నద్ధమైన సమయంలో సామాన్యజనాన్ని యిబ్బందులపాల్జేసే యిటువంటి సంఘటనలకు తావివ్వక, ప్రజల అవసరాలనుగుర్తించి, బాధ్యతాయుతంగా, ఎవరికీ హాని కలుగనివిధంగా, హుందాగా ఉద్యమాన్ని నడపాలని విజ్ఞప్తిచేస్తున్నాను. ఉద్యమాన్ని ప్రారంభించడానికి ఉద్రేకం అవసరంకావచ్చుకాని, ఉద్యమాన్ని నడపడంలో ఉద్రేకం ఉపద్రవాలకు దారితీస్తుందన్న సత్యాన్ని గ్రహించి; ప్రజల సానుభూతి, సహకారాన్ని అపారంగా పొందగలిగే విధంగా ఉద్యమాన్ని నడపాలని కోరుకున్నాను.

పామూరు — షేక్ రహమతుల్లా

పాఠకుల భావనావేదిక

పత్రికాస్వేచ్ఛకు సంకెళ్లు!

ఏ ప్రాథమికహక్కులు లోపిస్తున్నాయని మనం యింకొక సంకుల సమరం నడుపుతున్నామో ఆ ప్రాథమిక హక్కులను మనమే కాలరాయడం వివేకవంతమైనచర్య అనిపించుకొంటుందా? పత్రికా స్వాతంత్ర్యం, భావప్రకటనా స్వేచ్ఛ మన రాజ్యాంగం ప్రసాదించిన వరాలు. ప్రజాస్వామ్యంలోని గొప్పగుణంకూడా అదే! సమాజంలోని లోపాలను, అంతర్గత సత్యాలను, రాజకీయపార్టీల తీరుతెన్నులను ప్రజలకు అందజేస్తాయి పత్రికలు. ఇదినేరమా? తాము నమ్మిన సత్యాన్ని వెల్లడిచేయడం దోషమా?

'జమీన్ రైతు' సంపాదకీయం (ఫిబ్రవరి 23) పాత్రికేయుల ఆవేదనను వ్యక్తీకరించింది.

తప్పుడు వార్తలువేసి వాటిని ఖండించడంకన్నా అంతేకాక పాత్రికేయులమీద దౌర్జన్యం, పత్రికాకార్యాలయాలనుధ్వంసం చేయడంవల్ల మనం సాధించేదేమిటి? పత్రికలు ఇలా దౌర్జన్యానికి గురవుతూ దిగులుపడుతూ, ప్రశాంతంగా ఆలోచించే అవకాశం పొందలేకపోతే సత్యం వెల్లడి చేసేదెట్లా! ఏమి వ్రాయమంటారు? ఎవరి బొమ్మ వేయమంటారు? ఎవరి ఉపన్యాసాలు పొగడమంటారు? ఎవర్ని విమర్శించమంటారు?-అని పాత్రికేయులు తమ అనుమతి తీసుకొని వ్రాయాలని ఎవరైనా అనుకొంటే అంతకన్నా శోచనీయమైన సంగతి మరొకటి వుండదు.

ఈ విపరీత ధోరణిని నాయకులు ఖండించకపోగా, బలపరచడం మరీ దారుణం. ప్రత్యేకవాదులైన ప్రతిఒక్కరూ దీన్నిగూర్చి ఆలోచించాలి, ఆత్మవిమర్శ చేసుకోవాలి.

ఉద్యమనాయకులుగా చెలామణీ అవుతున్నవారు ఎన్. జి. ఓ. ల కోసం వసూలైన నిధులను దుర్వినియోగం చేశారని విన్నాము. ఈ మధ్య ఒక నాయకురాలు కర్తలకు స్లీపింగ్‌డోసు యివ్వమని సలహా

—తరువాత 8 వ పేజీలో

ఇన్‌కంటాక్సు–వ్యవసాయాదాయం

వ్యవసాయాదాయానికి కొంత మినహాయింపు వుండాలి!

శ్రీ ఎ. దశరథరామరెడ్డి

బి. కాం. ఎఫ్. సి. ఎ.

ఇన్‌కంటాక్సురేటు నిర్ణయానికి వ్యవసాయాదాయాన్నికూడా చేర్చి లెక్కకట్టుటకు ప్రత్యక్షపన్నుల చట్టానికి ఆర్థిక మంత్రి శ్రీ చవాన్ తెచ్చిన సవరణ ఆశ్చర్యకరమైంది కాకపోయినా, వ్యవసాయ–వ్యవసాయేతర ఆదాయాలు రెండూ కలిగిన నిజమైన అసెసీలను దెబ్బకొట్టేదని మాత్రం చెప్పక తప్పదు. ఈ సవరణ ప్రకారం వ్యవసాయ ఆదాయాన్ని వ్యవసాయేతర ఆదాయంతో చేర్చి మొట్టమొదటి వ్యవసాయేతర ఆదాయంలో 5 వేల రూపాయలు మినహాయించి, ఆ మినహాయింపు తర్వాత వ్యవసాయ ఆదాయం పరిగణనకు తీసుకోబడుతుంది. కాని వ్యవసాయ ఆదాయంమీద ఆదాయపు పన్ను లేదు. తర్వాత వ్యవసాయేతర ఆదాయం లెక్కకు తీసుకోబడి, ఆ స్లాబ్ రేటు ప్రకారం పన్ను విధించబడుతుంది.

ప్రస్తుతపు ఇన్‌కంటాక్సు స్లాబ్ రేట్లు ఈ విధంగా వున్నాయి-

1) మొదటి 5 వేల రూపాయలకు పన్నులేదు

2) తర్వాతి 5 వేలమీద 10% పన్ను -అంటే రూ 500 లు

3) తర్వాతి 5 వేలమీద 17% -అంటే రూ 850 లు.

4) తర్వాతి 5 వేలమీద 23%- అంటే రూ 1150 లు.

5) తర్వాతి 5 వేల మీద 30% అంటే రూ 1500 లు.

6) తర్వాతి 5 వేలమీద 40%-అంటే రూ 2000 లు.

7) తర్వాతి 10,000మీద 50%-అంటే రూ 5000 లు.

8) తర్వాతి 20,000 మీద 60%-అంటే రూ 12,000 లు.

9) తర్వాతి 20,000 మీద 70%-అంటే రూ 14,000 లు.

10) తర్వాతి 20,000 మీద 75%-అంటే రూ 15,000 లు.

11) తర్వాతి లక్షకు 80%- అంటే రూ 80,000 లు.

12) ఆ లక్షకుపైన, అంటే 2 లక్షల ఆదాయంపైన 85%.

ఇదిగాక వీటితో సర్‌చార్జి 10%, స్పెషల్ సర్‌చార్జి 5% విధించబడుతుంది.

పైరేట్లననుసరించి ఒకవ్యక్తికి రూ15,000లు వ్యవసాయాదాయం, రూ10,000 లు వ్యవసాయేతర ఆదాయం వచ్చినట్లయితే, వ్యవసాయేతర ఆదాయంలో పై స్లాబ్ ప్రకారం మొదటి 5 వేలు మినహాయించబడును. ఆపైన వ్యవసాయపు ఆదాయం 15 వేలు లెక్కకు తీసుకోబడి, మూడు స్లాబ్‌లు 10%, 17%, 23%కు సరిపెట్టబడునప్పుడు కాని పన్ను విధింపబడదు. మిగిలిన వ్యవసాయేతర ఆదాయం 5 వేలు లెక్కకు తీసుకోబడి, ఆ పైస్లాబ్ 30% రేటున పన్ను విధించబడుతుంది.

అనగా ఈ సవరణ కారణమునపు ఒకవ్యక్తికి 10% రేటులో 5 వేలు మినహాయింపుపోను 5 వేలకు పన్ను విధించబడుతూవుంటే; ఇప్పుడు అదేవ్యక్తి 30% రేటుతో పన్ను చెల్లించవలసివుంటుందన్నమాట.

పైసవరణ నిజమైన వ్యవసాయ ఆదాయం వుండి, ఇన్‌కంటాక్సు చెల్లిస్తున్న ఇతర ఆదాయంగల మధ్యతరగతి, క్రింది మధ్యతరగతి వ్యక్తులనెందరో చాలా భారాన్ని మోపేదని చెప్పాలి. ఈమధ్యనే ఆర్థికమంత్రిత్వశాఖ తక్కువ ఆదాయంగల వ్యక్తులకు ఒకస్కీమును ప్రవేశపెట్టింది. దానివల్ల ఆ వ్యక్తులు లెక్కపత్రాలు వ్రాయవలసిన అవసరంలేదు; ఆలెక్కలను తనిఖీచేసి పన్ను విధించడమూ లేదు; వారి స్టేట్‌మెంటు ఆధారంగానే పన్ను నిర్ణయించుటకు ఏర్పాటుజరిగినది. ఇది తక్కువఆదాయంగల అసెసీలకు చాల సౌకర్యమైన పద్ధతి. పైగా, ఈకొత్తస్కీము ప్రకారం పెట్టుబడి 25 వేలరూపాయలలోపుగానుండి, ఆదాయం 15 వేల లోపు వుంటే, అట్టి వ్యక్తులు వాయిదామీరి టాక్సు దాఖలు చేసినప్పటికీ, ఎలాంటి పెనాల్టీ విధించకుండానే అసెస్మెంటులుపూర్తిచేయుటకు ఫిబ్రవరి 28 తేది వరకు గడువు యిచ్చివుండినారు. పై అనుకూల పరిస్థితుల్లో వ్యవసాయాదాయం కలిగినమధ్యతరగతివారి అసెస్మెంట్లు, కొంతవరకు పన్నురేటు అధికమైనప్పటికీ భరిస్తుండినారు. ఇప్పుడు వచ్చే ఆర్థిక సంవత్సరంనుండి అట్టివారి అసెస్మెంటులకు వ్యవసాయపు ఆదాయం చేర్చినందువల్ల వారు మధ్యతరగతి అసెసీలుగాకాక, పైతరగతి అసెసీలుగా పరిగణించబడి, పూర్వపులా లెక్కపత్రాలు ఆఫీసు తెచ్చి అసెస్‌చేయించుకోవలసివుంటుంది.

అట్టిపరిస్థితుల్లో వ్యవసాయేతర ఆదాయం మినహాయించినట్లైతే, వ్యవసాయాదాయానికి కూడా మినహాయింపు పెట్టి, ఆపై వ్యవసాయపు ఆదాయాన్ని పైపద్ధతిమీదగాని, మరేపద్ధతిమీదగాని పన్ను విధించినట్లైతే కొంతవరకు తేలికగా వుండగలదు.

ఇదే విధంగా సంపద పన్నులోకి వ్యవసాయ భూముల విలువలుకూడా లెక్కకు తీసుకున్నపుడు, కర్షకుల పురస్కరించుకొని వ్యవసాయ సంపదకు కొంత (1 లక్ష 50 వేలు) మినహాయింపు ఇవ్వబడింది. అదే విధంగా వ్యవసాయాదానికి సంబంధించి కూడా పదివేల వరకు మినహాయింపు ఇచ్చినట్లైతే పెక్కుమందికి సౌకర్యంగా వుండగలదు.

* * *

వ్యవసాయ ఆదాయం కలిగినప్పుడు ఒకవ్యక్తి తన ఆదాయాన్నిబట్టి ఏయే స్థాయిలలో ఎంతపన్ను చెల్లించవలసింది ఈ క్రింది పట్టికలో వివరించబడింది-

పట్టికలోని కాలముల వివరం: 1. మొత్తం ఆదాయం (ఇన్‌కంటాక్సు చట్టం ప్రకారం లెక్కచేయుతగిన ఆదాయం) 2 వ్యవసాయ ఆదాయంలేనివ్యక్తి చెల్లించవలసివచ్చే పన్ను. 3. 5 వేల రూపాయలు నికరంగా వ్యవసాయ ఆదాయం కల వ్యక్తి చెల్లించవలసిన పన్ను. 4. వ్యవసాయాదాయం నికరంగా 10 వేలరూపాయలున్నపుడు. 5. వ్యవసాయాదాయం నికరంగా 20 వేల రూపాయలున్నపుడు

—తరువాత 7 వ పేజీలో

సమ్మెను ప్రత్యేక రాష్ట్రోద్యమంతో ముడిపెట్టడం సమర్థనీయంకాదు!

“రాజకీయ నాయకులలాకాక ప్రభుత్వోద్యోగులు ఆవేశపడక, ఉద్రేకాలకులోనుగాక ప్రతి సమస్యను విషయ ప్రాధాన్యాన్నిబట్టి విచారించి బాధ్యతతో నిర్ణయాలు తీసుకోవలసినవారు. దురదృష్టవశాత్తు వీరు కూడా విచక్షణాశక్తి కోల్పోయి ఈ రాజకీయాలలో చిక్కుపడి ఎంత ముఖ్యమైన సమస్యనుకూడా మంచిచెడులను విచారించక, విషయాన్ని పరిశీలించక తొందరపాటుతో త్రోసివేయడం జరుగుతూవుంది. గవర్నర్ శ్రీ ఖండూభాయిదేశాయ్ రాష్ట్రంలో ఏర్పడిన అసాధారణ పరిస్థితులకు ఆందోళనచెంది ప్రజల శ్రేయస్సును ఆకాంక్షించి ప్రభుత్వోద్యోగులు పనిలోచేరాలని విజ్ఞప్తిచేస్తే ఆ విజ్ఞప్తిలోని విషయాలనుగాని, ఆ విజ్ఞప్తి చేయడంలో వారి ఉద్దేశ్యాన్నిగాని గమనించకనే ఉద్యోగుల కార్యాచరణ సంఘం తిరస్కరించింది. ఇంతకంటే తొందరపాటుచర్య మరొకటి వుండదు. వాస్తవానికి యీ విజ్ఞప్తిని ఉద్యోగుల సంఘాల సర్వసభ్య సమావేశాలు క్షుణ్ణంగా పరిశీలించి గవర్నర్ సూచనలు ఎంతవరకు అంగీకారమో నిర్ధారించి ఒక నిర్ణయానికి రావలసివుండగా, కార్యాచరణ సంఘం మాత్రం ఒక నిర్ణయానికిరావడం అంత సమంజసంగా కన్పించదు. ప్రభుత్వోద్యోగుల సమ్మెకు, ప్రత్యేకరాష్ట్ర ఉద్యమానికి ప్రత్యక్ష సంబంధంలేదు. డిసెంబరులో ప్రభుత్వోద్యోగులు సమ్మె ప్రారంభించడానికి కారణమైన సమస్య ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తీర్పుతోనే పరిష్కారమైపోయింది. ఈ తీర్పుపై సుప్రీం కోర్టుకు ప్రభుత్వం అపీలుచేస్తుందని ఆందోళన చెందడానికి ఆధారాలులేవు. అంధమైన అనాలోచిత, అవ్యక్త నిర్ణయాలు చేయగల ప్రభుత్వం రాష్ట్రంలో లేదన్న విషయం ప్రభుత్వోద్యోగులు గమనించే వుండాలి. సమ్మెను విచ్ఛిన్నం చేయాలన్న ఆలోచనతో గవర్నర్ ఉద్యోగులను పనిలో చేరవలసిందిగా విజ్ఞప్తిచేసి కొన్ని సౌకర్యాలను కల్పిస్తున్నారన్న ఆరోపణ సహేతుకంకాదు. సమ్మె విరమణకు దోహదం చేయగల చర్యలన్నీ గవర్నర్ తీసుకుంటున్నారు.

ఎన్. జి. ఓ. లకు 'ఆంధ్రప్రభ' హితవు

రాష్ట్రంలోని గజిటెడ్ ఉద్యోగులు సమ్మెను విరమించి అన్ని సమస్యా పరిష్కారాన్ని రాజకీయపక్షాలకు వదిలివేయాలని నిర్ణయించడం ఎంతో సబబుగావుంది. నిరవధికంగా సమ్మె చేయడం వల్ల రాష్ట్రానికి కలిగే నష్టం ఎంతో ప్రభుత్వోద్యోగులు అంచనా వేయవలసివుంటుంది. సమ్మెను విరమించకపోవడానికి నాన్‌గజిటెడ్ ఉద్యోగులకుగల కారణాలు దురూహ్యం. ప్రత్యేకరాష్ట్ర సాధనకు నిరవధిక సమ్మెను ప్రారంభించవలసిందిగా వీరిని ఏ రాజకీయ పక్షమూ కోరియుండలేదు. సమ్మె ప్రారంభించిన అనంతరం విరమించవలదన్న నినాదాలుమాత్రం నిత్యం వినిపిస్తూనే వున్నవి. నాన్‌గజిటెడ్ ఉద్యోగులు రాజకీయపక్షాలనాయకుల ప్రయోజనాలను పొందడానికి సాధనాలుగా ఉపయోగపడడం విచారకరం. నాన్‌గజిటెడ్ ఉద్యోగుల సమ్మె సాగించాలన్న నిర్ణయంవల్ల లాభించేవారు బహుకొద్దిమంది మాత్రమేగాని, నష్టపడేవారు కోట్లసంఖ్యలో వున్నారు. ఉద్యోగుల సహాయార్థం నిధుల వసూలు చేయడంపై ఉద్యోగుల మధ్య బయల్దేరిన వాదప్రతివాదనలవల్ల యీ వ్యవహారం అవి

—తరువాత 8 వ పేజీలో

నెల్లూరు ముచ్చట్లు

విమర్శకుడు

స్పీకరు రంగారెడ్డి

శాసనసభ స్పీకరు శ్రీ పిడతల రంగారెడ్డి రాయలసీమ జిల్లాల పర్యటన పూర్తి చేసుకొని ఈరోజు మధ్యాహ్నం నెల్లూరు వచ్చారు. క్షామనివారణ కార్యక్రమాలను గూర్చి పరిశీలించడం, అధికార అనధికారులను కలుసుకొని చర్చలు జరపడం ఆయన పర్యటనోద్దేశమట.

కర్నూలు, అనంతపురముల లాగానే, నెల్లూరులో కూడా ఆయనకు నిరసనల 'స్వాగతం' లభించింది! ఆయన 12-30 కు వస్తారన్నారు. ఇక్కడ టవున్‌హాలు వద్ద 11-30 కే నల్లజెండాలతో [illegible] మొదలైంది. మే.గో.రె., కె.వి.ఆర్., సి. సి. సుబ్బరాయుడు, ఎన్.జి.ఓ. నాయకులు, ఆంధ్రసేన నాయకులు [illegible] వుండినారు. దర్గామిట్ట గెస్ట్‌హౌస్ దగ్గర ముఖ్యాంగా వందలమంది ఉద్యమకారులు చేరారు. వారందరూ గేటువద్ద వేచివుండగా, స్పీకరు యింకో గేటు గుండా ప్రవేశించి వెళ్ళిపోయారు. జైఆంధ్ర నినాదాలు చేశారు; గో బ్యాక్ అన్నారు; ఇంకేమేమో అరచారు. రంగారెడ్డిగారు ఎర్రజెండలలో వున్న వ్యక్తులమధ్యకు వచ్చారు. తాను సమైక్యతావాదిని, వేర్పాటువాదిని కాదన్నారు. క్షామనివారణ కార్యక్రమాల పరిశీలనే తన పర్యటనోద్దేశ్యం అన్నారు. కలా ఒకమాటన్నారు కొందరు వ్యక్తులు. వీరుల స్మారకార్థమువద్ద పూలమాల వేసిపొమ్మన్నారు. స్పీకరుగారు 2-30 కు రాగలనన్నారు. రంగారెడ్డిగారు కలాపన్ని అధికారంగా అనుసరిస్తారు. అంతేనా 2-30 కు స్థూపం వద్దకు పోయి, జైఆంధ్ర నినాదాల మధ్య పూలహారం వేసివచ్చారు. కూడా మేగోరె వుండినారు. పోలీసుబందోబస్తు ఎక్కువగానే వుండింది.

రంగారెడ్డిగారు సాయంత్రం ముందు అధికార్లను, తర్వాత అనధికార్లను కలుసుకొంటారట. రాత్రికి నెల్లూరు మకాం.

పదవతరగతి పరీక్షలు-సమావేశం

పదవతరగతి పరీక్షలకు కూర్చోదలచుకున్న ఆంధ్రప్రాంత విద్యార్థులు తెలంగాణా సెంటర్లలో కూర్చోవచ్చునని సలహాదారు శ్రీ శర్మ చేసినప్రకటనతో, పెక్కుమంది విద్యార్థులు అందుకు ఆయత్తమవుతున్న సందర్భంలో, తెలంగాణా కేంద్రాలకు పోలేని పేదసాద విద్యార్థుల విషయం ఆలోచించుటకు, కనీసం ఈ పరీక్షల వరకైనా ఇక్కడే జరపనివ్వడం అంతటి సాకర్యమనే విషయం వుద్యమనాయకులకు నచ్చచెప్పుటకు, తల్లిదండ్రుల సలహాలు పొందుటకు - ఎయిడెడ్ సెకండరీ స్కూల్సు అసోసియేషన్ అధ్యక్షంలో 8 తేది శ్రీ కస్తూరిదేవి విద్యాలయంలో ఒక సమావేశం ఏర్పాటు కాబడింది. జిల్లావిద్యాశాఖాధికారి శ్రీ ఎస్. వెంకటస్వామి అధ్యక్షించారు.

తామెవరు సమ్మెలోవున్నా, ప్రజలకు వైద్య సహాయం అందిస్తున్నట్లే, పరీక్షలకు సంబంధించి విద్యార్థుల కష్టసుఖాలనుకూడా పరిశీలించాలని శ్రీ వెంకటస్వామి ప్రాధేయపడినట్లుగా విజ్ఞప్తి చేశారు. తర్వాత జై ఆంధ్ర నాయకులు వరుసగా మాట్లాడారు. మేగోరె, కె.వి.ఆర్, దమయంతి, బాలకృష్ణారెడ్డి వగైరాలు. ఆవేశాలు, ఉద్రేకాలు, పరుషపుమాటలు ప్రత్యక్షమయ్యాయి. స్కూళ్ళు తెరవడానికి వీల్లేదు, తెలంగాణాలో పరీక్షలకు కూర్చోవాలనుకొనేవారికి అనధికారికంగానైనా సహాయం చెయ్యడానికి వీల్లేదు అనేది సమావేశ అభిప్రాయ సారాంశం.

సమావేశకర్తలు ఆశాభంగం పొందారు-ముందు అనుకున్నట్లే!

పోస్టాఫీసు

వారానికి మూడు రోజులే పనిచేయాలనే నిబంధనను వుల్లంఘించి, నెల్లూరు హెడ్‌పోస్టాఫీసు, ఇతర డెలివరీ ఆఫీసులు గురువారంనాడు పనిచేశాయి. ఒక యువకుడు మాత్రం పోయి బెదిరించినాడట.

టెలిగ్రాఫ్ డి. ఇ. ఆఫీసువద్ద కొద్దిగా గలాటా జరిగింది. అరెస్టులు, తర్వాత విడుదలలు జరిగాయి.

కార్డులు, కవరుకొరత తీవ్రంగా వుండినది. ఈరోజే మద్రాసునుండి కొన్ని వచ్చినట్లు తెలుస్తుంది.

పడగొట్టండి!

తూర్పువైపుగావున్న కలెక్టరాఫీసు ప్రధాన ద్వారాన్ని అడ్డుగోడతో మూసివేశారు. సౌకర్యం విషయం ఎట్లాయినా, ఆఫీసుకళే పోయింది, గతి తప్పిపోయింది! గోడ పడగొట్టండి, ప్రధాన ద్వారాన్ని పునరుద్ధరించండి, బాగుంటుంది!

కాలేజీలు హైస్కూళ్లు తెరుస్తారట

జిల్లాలోని హయ్యర్ సెకండరీ స్కూళ్ళు, హైస్కూళ్లు 12 తేదీ; కాలేజీలు 15 తేది తెరవాలని కలెక్టరుగారు ఈరోజు ఉత్తర్వులు పంపారు

ధాన్యం ధరలు

మొలగొలకులు పాతవి	పుట్టి	700-00
,, కొత్తవి	,,	600-00
మసూరి	,,	650-00
ఐ. ఆర్. 20	,,	560-00

హైదరాబాదు లేఖ

(మొదటిపేజీకొరవ)

మూన్నెల్ల కాలంలో యీ రాజకీయ నాయకులు అన్యోన్య దూషణలతో నిరుకారే స్థితికి తీసుకొనివచ్చారు. ఇంతమందిని ఉద్యమంలో ఆహుతిచేసి, జాతీయ సంపదను ఇంతగా నాశనంచేసి వీరు చేసిన ప్రయోజనం ఏమిటి? మూడున్నర లక్షల ప్రభుత్వోద్యోగుల కుటుంబాలను పస్తులపాలు చేస్తున్నారు. తమ ప్రభుత్వంవస్తే వారి విషయాలు ఆలోచిస్తామని సిగ్గువిడిచి పురస్కరించుకుంటూ చెప్పుతున్నారు యీనాటికివాడా బి. వి. సుబ్బారెడ్డి. తాము పదవులలోనికి రావడానికి వీరు గుర్రాలు కావాలన్నమాట!

మరి ఈ ఉద్యమం ప్రతిఫలం దక్కాలంటే వీధి పోరాటంవల్ల జరుగుతుందా? ఆ యీ జిల్లాలు ఆలోచించనేలేదు; ఆలోచనకు కాలం, శక్తి ఏవున్నాయి? ప్రవాహ శక్తి అంతా తమదే అనుకున్న మేధావులు వీరు. ఇంతకంటె తీవ్రంగా జరిగిన తెలంగాణా ఉద్యమ ఫలితం వీరికి వంటబట్టలేదు. ప్రధాని ఇందిరాగాంధి పార్లమెంటు వేదికల్లో ప్రత్యేకరాష్ట్ర నిర్మాణం కుదరదంతో తెలంగాణా నాయకులు గ్రహించారు. విజయవాడ, ఏలూరు, గుంటూరు నిర్ణయాలు తీసుకొనే [illegible] స్థానిక ఉద్రేకాలకు లొంగి చేసినవేకదా. పైగా ఉద్యమం కాంగ్రెసేతర నాయకత్వాన ప్రారంభమైనదేకదా! విశేషమేమంటే మతవిద్వేషాన్ని దక్షిణాదిన రేపలేకపోయినా ప్రాంతీయ విద్వేషాన్నయినా రెచ్చగొట్టి బలం సంపాదించుకోవాలనుకున్న జనసంఘం ప్రవేశమే క్రొత్త.

కాంగ్రెసేతర శక్తుల ప్రాబల్యానికి ప్రధాని ఇందిర లొంగుతుందా? అందుకనే హైదరాబాదులోనూ, ఢిల్లీలోనూ ప్రతి వేర్పాటువాది సమైక్యతావాది అవుతాడు. తెలుగుగడ్డమీద హుంకరించిన ఆంధ్ర కాంగ్రెసు పార్లమెంటు సభ్యులు ఢిల్లీ వెళ్ళేసరికి ఎలాగ తోకముడిచి, రాజకీయ [illegible] చేస్తున్నారో కనబడుతోందికదా!

కాని ప్రధానిపై వ్యక్తిగతమైన విమర్శలుచేస్తూ నెల్లూరు ఆంధ్రసేన ఉపన్యాసాలతో యీ [illegible] రావు. అతికో మిత వాద కాంగ్రెసు నాయకుడు నీలంవారు అమ్మం రాజకీయసభలో రేరాము, ఒక 'విశాలాంధ్ర' అనాడు ప్రకటించింది. తర్వాత లోక్‌సభ ఉపఎన్నికలో అయనతోపాటు రంగారెడ్డికూడా చేరారు— మరీపచ్చిగా చేశారు. స్పీకరు ఎన్నికలో ఓడిపోయిన సమయంలో శ్రీ తెన్నేటి కాస్త మసాలాతో గవాళించి "కిచెన్‌కాబినెట్" వ్యవహారాలు చెప్పారు. శీలహత్యా (Character assassination) ద్వారా ద్రోహి లద్దన్న పరాకాష్ఠాయికి తీసుకొనిపోయారు. విజయవాడలో "ఇందిర జవహర్‌లాల్ కూతురు కాదు" అనికూడా చెప్పిన మహానుభావుడు. కాని ఈనాడు వారందరూ మళ్ళీ ఒక విషయము, ఆ ప్రధాని అంగీకారంతోనే ఏదైనా ప్రత్యేకరాష్ట్రం ఏర్పడాలని— ఆమెను తెగనాడిగాని, వీధిపోరాటాల ద్వారాగాని సాధించేది ఏమీలేదని!

(6 వ పేజీ కొరవ)

15 తేది రాజీనామాలు చేయాలని, లేనిచో గ్రామాలు [illegible] తీర్మానించింది.

కవితాగోష్ఠి

ప్రతి 'శైలంథ' నెలలోనూ విడవకుండా ఒక్కొక్క కొత్తగేయం వినిపిస్తున్న యువకవి 'మోనా' 6 తేది టౌన్‌హాల్లో కవితా సమ్మేళనం ఏర్పాటుచేశారు. దాదాపు నలభైమందికిపైగా యువకవులు ఆవేశపూరితంగా కవితాగానం చేశారు. కరెంటు కరణి దరిచేరనీ కవిత్వం [illegible] వచ్చింది

సంఘర్ష సమితి సభ

4 తేది టౌన్‌హాలు ఆవరణలో సంఘర్ష సమితి ఆధ్వర్యాన, శ్రీ దప్పూరు శేషయ్య అధ్యక్షతన బహిరంగసభ జరిగింది. ఆంధ్ర కేంద్ర కార్యాచరణ సమితి సభ్యుడు శ్రీ కొప్పుగిరి కృష్ణమాచార్యులు ఉద్యమంలో వున్న కాంగ్రెసు నాయకులను తీవ్రంగా విమర్శించారు. ఉద్యమాన్ని కాంగ్రెసు వాళ్ళే చెడగొట్టి పాడుచేస్తున్నారన్నారు. సెరీన్ [illegible] స్వాతంత్ర్య [illegible] వేస్తున్నారు. ప్రజాస్వామ్యంలో శాంతియుత ప్రదర్శనా స్వేచ్ఛను ఎవరూ అరికట్టలేరని అన్నారు. సెరీన్ సంగతి ఎట్లువున్నా, వ్యక్తి స్వేచ్ఛ మాత్రం వారి చేతుల్లోపడి నలిగిపోతున్నమాట మాత్రం వాస్తవం!

ఆంధ్రసేన ఎన్నికలు

జిల్లా 'ఆంధ్రసేన'కు ఆర్. విజయకుమారరెడ్డి గౌరవాధ్యక్షుడుగా, పి. బాలకృష్ణారెడ్డి అధ్యక్షుడుగా, పి. చంద్రశేఖరం ఉపాధ్యక్షుడుగా, కె. హరినారాయణరెడ్డి నిర్వాహక కార్యదర్శిగా, కె. ప్రభాకరరెడ్డి కార్యదర్శిగా, వి. సుధాకరరెడ్డి సహాయ కార్యదర్శిగా, పి. మోహన్‌కుమార్ కోశాధికారిగా 4 తేది ఎన్నికయ్యారు.

'డూ ఆర్ డై యూత్'

'డూ ఆర్ డై యూత్' (Do or Die Youth) అని మరొక కొత్త సంఘం వెలసింది. హింసాయుత మార్గాలద్వారానే రాష్ట్రం సాధించుకోగలమని, 'జైఆంధ్ర' నాయకుల విషయంలో జాగ్రత్తగా వుండాలని హెచ్చరిస్తున్నారు ఆ సంస్థ అధ్యక్షుడు ఎస్. ఎం. షరీఫ్.

ప్రకటన

నెల్లూరు ఉస్మాన్‌సాహెబుపేట రక్షిత అవుటిడి, దక్షిణపువీధిలో ఇరవై అంకణముల ఖాళీస్థలం విక్రయమునకుగాని, బాడుగకుగాని యివ్వబడును. స్థలమునకు తూర్పు-పడమట యిరువైపుల ఉత్తర-దక్షిణపుతట్టు మునిసిపల్ రోడ్డును కలిగి మంచినీళ్ళకుళాయి కలిగియున్నది. కోరువారు నాతో సంప్రదింపవచ్చును.

అల్లాడి సుబ్రహ్మణ్యం,
అడ్వొకేటు
సుందరగిరివారివీధి - నెల్లూరు

ప్రతిపక్షాలుకూడా చీలిపోయ్యాయి

(మొదటిపేజీకొరవ)

అధ్యక్షపదవి పాతబోర్డు దుమ్ముదులిపి కొత్తగా రంగప్రవేశం చేయించారు. విశ్వనాథం, లచ్చన్న నిరంకుశంగా వ్యవహరిస్తున్నారని కొత్తబూరగ లేవనెత్తారు. ఏమిటయ్యా ఆ నిరంకుశ వైఖరి?- అంటే శాసనసభ్యత్వాలకు రాజీనామా చేయమనడమట!

ఫిబ్రవరి 5 తేది సాయంకాలంలోగా ప్రత్యేకాంధ్రరాష్ట్రం అవతరించకపోతే, 6తేది తెల్లవారేటప్పటికి శాసనసభ్యత్వానికి రాజీనామా గిరిపారేస్తాను; అంతటి త్యాగపురుషుల్లో నేనే మొట్టమొదటివాణ్ణి-అని నెల్లూరు విద్యార్థిసభలో వీరంగంగా పెల్కిన శ్రీనివాసులురెడ్డి నెలతిరిగినతర్వాత, మార్చి 6 తేది ఉదయానికి 'ఆంధ్రమహాసభ' నీడలో నిలబడి 'అవపూజే భాయం' అంటున్నాడు రాజీనామాలు చేయమనడం సమంజసంకాదని. సుమతి శతకం వల్లెవేస్తున్నాడు. లచ్చన్న 'దక్షిణ భారత్' అనడం తప్పు అని సద్దుచెపుతున్నాడు. లచ్చన్న అందుకు సమాధానమిస్తూ తానెన్నడూ ఆ ప్రస్తావనే తేలేదని, శ్రీనివాసులురెడ్డే ఆంధ్రరాష్ట్రం అంగీకరించడంలో ఆలస్యమైతే 'దక్షిణ భారత్' నినాదంతో ఉద్యమం సాగిపోయే అవకాశముందని అన్నాడని అంటున్నారు. శ్రీనివాసులురెడ్డి రెండునాల్కల వ్యవహారం నాయకులకేకాదు; అనుచరులకు, ఉద్యమకారులకుకూడా తలనొప్పిగా తయారైంది!

అంతటితో ఆగలేదు కథ! ఐక్య కార్యాచరణ సంఘం అనుమతిలేకుండా ఎవ్వరూ ఢిల్లీవైపు ముఖంపెట్టి నిద్రపోవడంకూడా మహాపాపమని నరసారావుపేటలో చేసిన తీర్మానాన్ని తిరుమానంగా తుంగలో త్రొక్కి ఢిల్లీ విమానమెక్కిన కాంగ్రెసువారిని శ్రీనివాసులురెడ్డి వెంటేసుకొచ్చి, వారితరపున వకాల్తాపుచ్చుకొని వాదించాడు. నరసారావుపేట నిర్ణయాల్లో శ్రీనివాసులురెడ్డి భాగస్వామే! పైగా తాను కాంగ్రెసువాడు కాదు. ఇక వాళ్ళను సమర్థించడానికి తెన్నేటి, లచ్చన్నలను విమర్శించవలసినంత అవసరం శ్రీనివాసులురెడ్డికేముంది? అవసరమైతే కాంగ్రెసువారే తమనుతాము సమర్థించుకో గలరుకదా! ఐక్య కార్యాచరణ సంఘ సభ్యులైన తెన్నేటి, లచ్చన్న నరసారావుపేట నిర్ణయాలను పట్టుకొని వూగులాడుతుంటే, వారితో వుండాల్సిన శ్రీనివాసులురెడ్డి, సి. వి. కె. రావు వగైరాలు బోర్డుతిప్పి, మడతపెట్టి కాంగ్రెసు వారికి వత్తాసు పలుకుతున్నారు; తాము బొట్టుపెట్టి పిలుచుకొచ్చి నాయకత్వం ఇచ్చిన తెన్నేటిని విమర్శిస్తున్నారీ ప్రతిపక్షులు. అదికూడా కాంగ్రెసు మంత్రులకు మద్దతు నివ్వడానికి!

ఇంతకూ ఈ చీలికకు అర్థమేమిటి? కాంగ్రెసు, కాంగ్రెసేతర నాయకుల్లో విభేదాలు వచ్చాయంటే అర్థమంది. ఉద్యమం జోరులో కాంగ్రెసువాళ్ళు ఎన్ని ప్రగల్భాలు పల్కినా, రేపటి వారి భవిష్యత్తు నిర్ణయించేది అధికారం. వీరైతే ఆ అధికారం పడగొట్టాలని కాంగ్రెసేతరుల తాపత్రయం. రెండుకత్తులు ఒక ఒరలో ఎప్పుడూ యిమడవు కదా!

మరి శ్రీనివాసులురెడ్డి, సి.వి.కె. రావు ప్రతిపక్షాలవారు. వారికి తెన్నేటి వగైరాలకు స్పర్థలు ఎందుకు రావాలి? ఫిబ్రవరి 6 తేది ఉదయం రాజీనామా చేయడం ఖాయం-అన్న శ్రీనివాసులురెడ్డి, ఢిల్లీ మంత్రాంగాలకు ఏమీకూడా కదలకూడదని నిర్ణయించిన శ్రీనివాసులురెడ్డి - ఇంతలోనే ఎందుకు ప్లేటు ఫిరాయించినట్లు? తాను మొదటివాడుగా రాజీనామా చేయకపోతే పోయాడు; చేసిన లచ్చన్న, జాపూడి యజ్ఞనారాయణల తర్వాత మూడవవాడుగానైనా చేయకపోవడమేమిటి?

ఈకథ గంపెనుక ఏదోబలమైన చెయ్యి వుంది. ఇటీవల వీరికి హైదరాబాదులో బ్రహ్మోపదేశం జరిగినట్లుంది. పి.వి. దిగిపోయాడు; తిరిగిరాడు; ఇంక ఉద్యమం ఏమైతేనేమి? పదవులు వదలుకోవడమంటే మాటలా? వీరైతే కాంగ్రెస్‌లో దూరి గద్దెక్కడం నేస్తానికి రాజీనామా చేయడం ఏమిసుగమనంనీ?-ఈమార్పు రావడానికి ఆ అదృశ్యహస్తం కారణంకావచ్చు. ఆ చెయ్యిలాగే ఆడుతూ ఆరేళ్ళో మెలుగుతూ ఇప్పుడు దరువుమార్చినట్లున్నారు. బ్రహ్మజ్ఞానతత్వాత్తో జ్ఞానోదయమైదారి మార్చుకొని, పెదవారిన పడ్డట్టున్నారు.

చీలిక యిక్కడివరకేఅయితే అదొకరకం. కానీ దీని ప్రభావం 'ఆంధ్రసేన' మీదకూడా పడ్డట్టుంది. 4 తేది 'ఆంధ్రసేన' రాష్ట్రకార్యవర్గం నెల్లూరులో సమావేశమై బి.వి. ఢిల్లీవెళ్ళడాన్ని విమర్శించింది; ఉద్యమ ద్రోహమన్నది! అదేసమయంలో హైదరాబాదునుండి బి. కృష్ణారెడ్డి అనే ఒకాయన బి.వి. ఢిల్లీకివెళ్ళడాన్ని ఆంధ్రసేన కార్యవర్గం హర్షించిందంటూ ప్రకటించాడట. ఈ కృష్ణారెడ్డికికూడా బ్రహ్మోపదేశం తలకెక్కిందట. శ్రీనివాసులురెడ్డి వగైరాలతోపాటు ఈబొమ్మనూ ఆరెడ్డే ఆడిస్తున్నదట. చీలికయీరావడం మొదలుపెట్టిన తర్వాత ఆది ఆంధ్ర కే. కా. సంఘం ఒక్కదాంట్లోనే ఎందుకరావాలి? ఆంధ్రసేన లాంటి యువకుల్లోకూడా తేవాలి- అని శ్రీనివాసులురెడ్డి వగైరాల వ్యూహతంత్రమట.

ఇటీవల బ్రహ్మోపదేశంరెడ్డిగారు హైదరాబాదువచ్చినపుడు ఆయన్ను కలుసుకొన్నవారిలో శ్రీనివాసులురెడ్డి ఒకరు!

విజయ పాలడిపో

టెక్కెమిట్ట - నెల్లూరు-3

టెక్కెమిట్ట, ఫత్తేఖాన్‌పేట ప్రాంతాలలోని పాడిబర్రెలున్న రైతులవద్దనుండి పాలు కొనుగోలు చేయబడును. వారివారి బర్రెలను మా డిపోవద్ద పిండి పరచి పాలుతీయవలెను. పాల వెన్నశాతమును బట్టి ధరను చెల్లింపు చేయబడును. పాలు కొనగోలుదారులు, వాడకందార్లు స్వచ్ఛమైన బర్రెపాల కొరకు మా డిపోవద్ద కొనుగోలుచేయ విజ్ఞప్తి.

— ఇట్లు —
అధ్యక్షులు,
జయ విజయ క్షీరనిధి డైరీఫారం అసోసియేషన్,
టెక్కెమిట్ట (పాత ఫైర్ ఆఫీసువద్ద) నెల్లూరు-3.

అబందరా? అసమర్థతా? అలక్ష్యమా?

కొన్నిప్రాంతాల్లో ఎక్కువ సరఫరా—కొన్ని చోట్ల అసలులేదు!

విద్యుచ్ఛక్తి సరఫరా అబందరంకు సంబంధించి ప్రజా ఆందోళన, పత్రికల వ్రాతలు అరణ్యరోదనే అయిపోయాయి. విద్యుచ్ఛక్తి కొంతమేరకు కొరతే; అది స్థానికాధికారుల వల్ల ఏర్పడిందికాదు. కాని వున్న దాన్ని సక్రమంగా సరఫరా చేయడంలో ఘోరంగా విఫలం కావడం, నెత్తినోరు బాదుకున్నా ఆ పరిస్థితిని చక్కచేయలేక పోవడం విచారకరమైన విషయం. ఇంత అధ్వాన్నమైన సరఫరా, ఇంత అబందర వ్యవహారం నెల్లూరు జిల్లాలో తప్ప మరెక్కడా వుండదు.

గతవారం వ్రాశాము; అంతకుముందు కూడా ఎన్నోసార్లు వ్రాశాము రోజులో ఎన్నిగంటలు ఇవ్వడానికి వీలున్నదో, అన్ని గంటలు అవిచ్ఛిన్నంగా సరఫరా చేసేట్టు చూడమని విజ్ఞప్తి చేశాము. కాని ఫలితం కనపడడంలేదు. రోజురోజుకు పరిస్థితి అధ్వాన్నమై పోతున్నదే కాని, మెరుగు పడడంలేదు. ప్రస్తుతం రోజుకు రెండు గంటలుమాత్రం వ్యవసాయానికి యివ్వ వీలున్నదని విద్యుచ్ఛక్తి అధికారులు చెప్పున్నారు. సంతోషమే కాని ఆ రెండుగంటలైనా విఘాతం లేకుండా ఇవ్వగలుగుతున్నారా? ఆ రెండు గంటలు ఏ ప్రాంతంలో ఎప్పుడిస్తేది చెప్పగలుగుతున్నారా? ఈ చిన్నవిషయాన్ని చేయలేకపోతే, ఎస్.ఇ.లు, డి.ఇ.లు ఎ.ఇ.లు ఎందుకు?

నిన్న, ఈ రోజు పరిస్థితి చెపాను. నెల్లూరుకు నాలుగుమైళ్ళదూరం స్థితి ఇది. సాయంత్రం ఏడుకో ఎనిమిదికో సరఫరా వస్తున్నది. అరగంట కూడా [illegible] పోతున్నది. రాత్రి మరలా ఏ పదికో, పన్నెండుకో, ఒంటిగంటకో, లేక వేకువో వస్తున్నది; వచ్చిన ఐదు నిమిషాలకు ఒకసారి విఫలమవుతూ, ఒక గంటో, అరగంటో వుండి పోతున్నది. ఎప్పుడొస్తేది, ఎంతసేపు వుంటున్నది జాగారం చేస్తే తప్ప చెప్పలేము. శుక్రవారం ఉదయం వచ్చింది; మూడు నాలుగు నిమిషాలుండి పోయింది. ఐదు నిమిషాల తర్వాత మళ్ళీ వచ్చింది; స్విచ్ వద్దకు వెళ్ళిపోయేసరికే పోయింది. ఈ విధంగా ఐదునిమిషాల్లో, అరగంటలో ఎన్నిసార్లు ఇస్తున్నట్లు? సరఫరా రాదని కొంత నిరాశచేసుకొని అందరూ నిద్రపోయిన తర్వాత ఎవరికోసం ఇస్తున్నట్లు?

నెలకపైగా ఈ సరఫరా పరిస్థితికి స్థానిక విద్యుచ్ఛక్తి శాఖాధికారులు బాధ్యులు కాదనుకోవడానికి, నెల్లూరు పట్టణంలో అవిచ్ఛిన్నంగా ఎట్లా ఇస్తున్నారు? వ్యవసాయానికి నాలుగు గంటలు కూడా ఇవ్వలేని కొరత పరిస్థితి ఏర్పడినప్పుడు, పట్టణానికి మాత్రం పద్దెనిమిది ఇరవైగంటలు ఎట్లా ఇవ్వగలుగుతున్నారు? ఒక్క పట్టణమేకాదు; జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో రోజులో ఎక్కువ భాగం సరఫరా వుంటున్నది; కొన్నిచోట్ల ఇరవై నాలుగు గంటలలో ఒక్క నిమిషమైనా సరఫరా కావడంలేదు. కొన్ని గ్రామాలలో విద్యుచ్ఛక్తి కొంత వున్నట్లు తెలియడంలేదు. కొన్ని పల్లెల్లో విద్యుచ్ఛక్తి అనేది ఒకటున్నట్లు అనిపించడంలేదు. నిజంగా విద్యుచ్ఛక్తి కొరతవుంటే రెండుగంటలు కూడా ఇవ్వలేని క్లిష్టపరిస్థితి ఏర్పడితే, ఈవిధంగా ఎట్లా జరుగుతున్నది? అందులో ఏదో కుతంత్రం వుండాలి; పక్షపాతం వుండాలి; [illegible] ప్రయోగం వుండాలి; అవినీతి వుండాలి; అవేమిలేకుంటే అసమర్థత వుండాలి, దిక్కుదివాణంలేని అబందర పరిపాలనగా వుండాలి. స్థానికాధికారులను నిందించడం మా ఉద్దేశ్యంగాదు; దురుద్దేశ్యాలు ఆపాదించడం మా సంకల్పం కాదు కాని — [illegible] వదిలెయ్యండి; గ్రామీణ ప్రాంతంలోనే ఒకచోట పుష్కలంగా సరఫరా వుండడం, ఒకచోట అసలు లేకపోవడం చూస్తున్నప్పుడు, కంటున్నప్పుడు సహించి వూరుకోలేక పోతున్నాము. అధికార్లను అభిశంసించకుండా వుండలేకపోతున్నాము.

కొరతన్నారు; సరే! కాని ఒక్కొక్క వున్న మోటార్లకు రోజులో గంటకూడా సరఫరా ఇవ్వలేక ఏడుస్తూ; మరోపక్క కొత్త కనెక్షన్లు ఇస్తున్నారు. అది ఎంత విడ్డూరమో, ఎంత విచిత్రమో చూడండి! అలాటుమెంట్లు పోతాయనీ; అందువల్ల అర్జీపెట్టవలసివస్తున్నదట! విద్యుచ్ఛక్తి బోర్డు ఆదేశాల మేరకే ఈ విధంగా జరుగుతున్నదట! జిల్లాలో దాదాపు వందవరకు కనెక్షన్లు ఇచ్చినట్లున్నారు. తగ్గక ఇంక కంటే పిచ్చిపనులు చేస్తుంటారా పాపం! వ్యవసాయానికేకాదు, ఇతరవాటికి కూడా కొత్త కనెక్షన్లు ఇస్తున్నట్లుచెపుతున్నారు కొత్త కనెక్షన్లకు సంబంధించి విద్యుచ్ఛక్తిశాఖాధికార్ల మీద ఎన్నో అపవాదులు వినబడుతున్నాయి. నిరాధారమని త్రోసివేయుటకు వీలులేని అపవాదులివి! ఆ విషయాన్ని వారు గమనించడం అవసరం.

చిత్తూరుజిల్లాలో ఏ ప్రాంతంలో ఏ ఏ వేళలో ఎంతసేపు సరఫరా వుండేది విద్యుచ్ఛక్తిశాఖ ప్రజలకు తెలియజేసి, ఖచ్చితంగా అమలు జరుపుతున్నది. సరఫరా గంటసేపైనా అది తెలిసినట్లుంటుంది. చిత్తూరు విద్యుచ్ఛక్తాధికారులు చేయగలిగినది నెల్లూరు అధికార్లు ఎందుకు చేయలేక పోతున్నారు? అలక్ష్యమా? లేక అడిగేవాడు లేకపోవడమా? పరిస్థితి ఈవిధంగానే కొనసాగితే, రైతులు [illegible] ఓర్చుకోలేరు. ప్రత్యక్షచర్యకు పూనుకునే పరిస్థితులు కల్పించవద్దని విజ్ఞప్తి చేస్తున్నాము.

ఆయిలూ కొరతే!

విద్యుచ్ఛక్తి కొరతతోబాటు ఆయిలు కొరత వొచ్చి కూర్చున్నది. ప్రతిరైతూ ఆయిల్ ఇంజన్లకు ఎగబడుతున్నాడు. కదిరేదు. ఎట్లాయినా, ఎంతైనా పెట్టి పైరును కాపాడుకోవాలని [illegible]. మెట్టప్రాంతాలలో వేరుశనగ వేసినారు; మిగత వేల ఎకరాలు సాగుచేసి నారుమళ్ళకోసం ఉన్నాయి. ఇన్ని ఎండిపోతున్నాయి పంటలు, వేలు పెట్టుబడిపెట్టి సాగుచేసినపైరు కళ్లముందే ఎండిపోతుంటే, ఏ రైతుకూ అన్నం సహించదు, నిద్ర పట్టదు. అందువల్లనే ఆయిల్ ఇంజన్లకు మరొకసారి వాటికి గిరాకీ ఏర్పడింది. ఎప్పుడో కట్టి పాత ఇనుపసామానుక్రింద మూలపారేసిన ఇంజన్లకు కూడా మంచి గిరాకీ ఏర్పడింది.

కాని ఇంజన్లకు ఆయిల్ లేదు. క్రూడ్ ఆయిల్ దొరకడంలేదు. కిరోసిన్ ఆయిల్ లీటరు రూపాయవంతున అమ్ముతున్నారట. ఈ కొరతకు కారణమేమిటో తెలియదు. బహుశా యిది కృత్రిమ దుర్భిక్షం కావచ్చు!

డీసిల్ ఆయిలుకూ నెల్లూరులో కొరత ఏర్పడింది. మొన్నొకరోజు కొన్నిబంకులు కూడా [illegible] మూసివేయవలసివచ్చిందట. కిరోసిను, డీసిల్ లేకుంటే ట్రాక్టర్లు పనిచేయలేవు. ఇప్పుడదేపని జరిగింది.

విద్యుచ్ఛక్తిలేదు; ఆయిల్ ఇంజన్లు అయి కొరత; [illegible] — వ్యవసాయం పూర్తిగా స్తంభించి పోయే పరిస్థితి ఏర్పడింది. ఒక సీజనులో వ్యవసాయం దెబ్బతింటే, ఆకొరతనుండి రాష్ట్రమూ, దేశమూ కోలుకోవడానికి చాలకాలం పడుతుంది.

సిమెంటు రూ 25 లు?

సిమెంటు బస్తా కంట్రోలుధర పన్నెండు రూపాయలు. కాని ఇరవై, ఇరవైఐదు రూపాయలు పెట్టినా కూడా దొరకడంలేదు నెల్లూరులో [illegible]. ఇదివరకు రెండుమూడు రూపాయలు ఎక్కువ తేవి; ఇప్పుడు పదిరూపాయలకుపైన అయిపోయింది. డీలర్లు వినియోగదారుకు నేరుగా అమ్మడంలేదట; వచ్చిన స్టాకు మొత్తం బ్లాక్ మార్కెట్‌లో అమ్ముకొనే దళార్లకు కొంత ఎక్కువధరకు అమ్ముకున్నారట; వాళ్ళు కొంత సిమెంటు [illegible] ఇరవై మూడు ఇరవైఐదు రూపాయల వంతున అమ్ముకున్నారని ఒక వినియోగదారు [illegible] చేశారు.

విద్యుచ్ఛక్తి కొరత, రవాణా ఇబ్బందులు సిమెంటు కొరతకు కారణంగావచ్చు. కాని ఇటీవలి రెట్టింపుధరకు కారణమేమి? ప్రభుత్వంలో చలనం లేకపోవడం, పరిపాలనలో నీతి సమర్థతలు లోపించడం, ప్రజలు చైతన్య రహితులు కావడం కారణంకాదా? ——

డాక్టర్ సుందరయ్య విదేశ పర్యటన

శ్రీ వెంకటేశ్వర మెడికల్ కాలేజి ఆర్థోపెడిక్స్ ప్రొఫెసరు [illegible] సర్జను డాక్టరు పి. సుందరయ్య ఎం. ఎస్. ప్రపంచ ఆరోగ్యసంస్థ ఫెలోషిప్‌పై మూడుమాసాలపాటు ఇంగ్లండు, కెనడా, అమెరికాలో పర్యటించనున్నారు. కుంటి, చేయి విరిగినవారికి సంబంధించిన అధునాతన పద్ధతులను అధ్యయనం చేయడం ఆయన పర్యటనోద్దేశ్యం.

డాక్టర్ సుందరయ్య కోవూరువాసి. నెల్లూరు పెద్దాసుపత్రిలో ఆర్. ఎం. ఓ.గా కూడా పనిచేసినవారు. డాక్టరుగారు క్రొత్త విజ్ఞానంతో విజయవంతంగా స్వదేశం తిరిగిరావాలని మా శుభాకాంక్ష.

ఉద్యమ వార్తలు

సమ్మె విరమణ

జిల్లాలోని గెజిటెడ్ ఆఫీసర్లందరూ 9 తేది సమ్మె విరమించారు. సివిల్ అసిస్టెంట్ సర్జన్లు, జూ. యస్ ఇంజనీర్లు వెటర్నరీ డాక్టరు మినహా, తక్కిన గెజిటెడ్ ఆఫీసర్లు మొత్తం 178 మంది శుక్రవారం ఆఫీసులకు హాజరయ్యారు.

వ్యవసాయశాఖ డెప్యూటీడైరెక్టరు, జి. ప. సెక్రటరీ, ఆర్. టి. ఓ. 5 తేదినే సమ్మె విరమించుకొన్నారు.

సూళ్లూరుపేటలో యిద్దరు డెప్యూటీ తాసిల్దార్లు, ఇద్దరు గుమాస్తాలు; ఉదయగిరిలో ఒక డిప్యూటీ తాసిల్దారు, ఒక గుమాస్తా; ఆత్మకూరు, బుచ్చి, రాపూరు బి. డి. ఓ. లు 6 తేది సమ్మె విరమించారు.

* * *

ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠశాలలు 5 తేది తెరవాలని జిల్లాకలెక్టరు యిచ్చిన ఉత్తరువుల ప్రకారం రాపూరు సమితిలోని స్కూళ్ళన్నీ పునఃప్రారంభించబడ్డాయి. టీచర్లు పిల్లకాయలు యథాప్రకారం స్కూళ్ళకు పోతున్నారు. మొదటి రోజు తుమ్మలతలపూరులో కొంత ఆటంకం వచ్చిందట; తర్వాత సర్దుబాటైనట్టుంది. టీచర్ల ప్రతినిధులు శ్రీ ఎం.కె. గయాజ్ బేగ్, శ్రీ బి. చెన్నయ్య, శ్రీ జి. మారగోపాల్ కలెక్టర్ను కలుసుకొని జీతాల విషయం విన్నవించగా, డిసెంబరు జనవరి, ఫిబ్రవరి జీతాలు ఎప్పటిలాగానే యిచ్చే ఏర్పాటు వెంటనే చేయిస్తానని చెప్పారట.

కోవూరు సమితిలో ఆరు ప్రాథమిక పాఠశాలలు తెరవబడ్డాయి; 21 మంది టీచర్లు హాజరయ్యారు. కావలి సమితిలో 59 మంది టీచర్లు స్కూళ్లకు వెళ్తున్నారట. వెంకటాచలం, ఆత్మకూరు సమితులలో కూడా కొన్నిస్కూళ్లు తెరువబడి పనిచేస్తున్నట్లు తెలుస్తున్నది. సమ్మె విరమించామని చెప్పకుండా పనిచేస్తున్నట్లుంది టీచర్లు.

డి. కె. డబ్ల్యు. వాయిదా

డి. కె. డబ్ల్యు. కాలేజి 9 తేది తెరువబడుతుందని ప్రిన్సిపాల్ అహమద్ బీబీగారు ప్రకటించారు. లెక్చరర్లు వగైరా స్టాఫ్ మెంబర్లు కాలేజీకి హాజరు కావడానికి సిద్ధమైనప్పటికీ కాని కాలేజీలో విడిదిచేసి వున్న సి. ఆర్. పి. వాళ్ళు ఇంకా విడాది ఎత్తలేదు. అందువల్ల కాలేజి తెరవడం వాయిదాపడింది. ఊరయిన విద్యార్థినులు చాలామంది కాలేజీకి వెళ్ళి తిరిగివచ్చారట. కాలేజి తెరవాలనుకొన్న తర్వాత, ముందుగానే సి. ఆర్. పి. వాళ్ళను అక్కడ్నుంచి తరలించి వుండాల్సింది. పరాయి వూళ్ళనుండి వచ్చిన లెక్చరర్లు హాస్టల్లో వుండేందుకు వీలులేక ఇబ్బంది పడుతున్నారు. కొందర్ని జి. ప. అతిథి గృహంలో దించారు.

పల్లె వారంరోజుల్లో— బహుశా 16 తేది కావచ్చు— కాలేజి తెరువ[illegible].

మునిసిపల్ ఉద్యోగులు

43 మంది మునిసిపల్ ఉద్యోగులు 5 తేదీ ఆఫీసుకు వెళ్లారు. వెళ్లారన్నవార్త తెలియగానే ఉద్యమకారులు మునిసిపల్ ఆఫీసును ముట్టుముట్టి పికెటింగ్ చేశారు. 45 మందిని పోలీసు అరెస్టుచేసి ఆ రాత్రే విడుదల చేసింది.

6 తేది ఉద్యమకారులు ముందుగానే వెళ్లి లక్ష్మణగుప్త పార్కవద్దనే ఉద్యోగులను అటకాయించారు. కొన్ని ఉద్రేకాలు రెచ్చిపోవడం జరిగినదికాని, చివరికంతా సర్దుబాటైపోయింది. అక్కడికక్కడే సమావేశం జరిపి పరిస్థితిని అదుపు తప్పిపోకుండా చేశారు. 20 తేదీ వరకు సమ్మెలో వుండడానికి ఆ ఉద్యోగులు ఒప్పుకొన్నారు.

రాష్ట్ర ఎన్. జి. ఓ. సంఘ సమావేశం

భవిష్యత్కార్యక్రమం గూర్చి నిర్ణయించుకొనడానికి రాష్ట్ర ఎన్. జి. ఓ. సంఘ సమావేశం నెల్లూరులో 12, 15 తేదీల మధ్య ఎప్పుడైనా జరగవచ్చునని జిల్లా ఎన్. జి. ఓ. సంఘ కార్యదర్శి శ్రీ పి. నాగభూషణరావు తెలియజేస్తున్నారు.

జై ఆంధ్ర పార్కు- మృతవీరుల స్మారకం

వి. సి. బొమ్మ దగ్గర మునిసిపాలిటీ వాళ్లు కట్టించిన పార్కును ఉద్యమ నాయకులు స్వాధీనంచేసుకున్నట్లున్నారు. దానికి జై ఆంధ్ర పార్కు అని నామకరణం చేశారు.

2 తేది శ్రీ కె. వి. ఆర్ (కలవకూరు వెంకటరెడ్డి) ఆ పార్కుకు ప్రారంభోత్సవం జరిపి, అందులో నిర్మించబడ్డ 'మృతవీరుల స్మారక స్థూపాన్ని' ఆవిష్కరించారు. అక్కడే జరిగిన సభకు స్వాతంత్ర్య సమరయోధుడు, కాంగ్రెసు శతవృద్ధుడు శ్రీ తిరుగంటి వెంకటసుబ్బయ్య అధ్యక్షత వహించారు. వేగోరి, కె. వి. ఆర్, వై. సి. రంగారెడ్డి, సమితి [illegible] సోమిరెడ్డి రాజగోపాలరెడ్డి ధనేకుల, ఆంధ్రసేనాధ్యక్షుడు పి. బాలకృష్ణారెడ్డి వగైరాలు ప్రసంగించారు. సినీ నటుడు జగ్గయ్య వస్తాడని సభకు వేలాది జనం వచ్చారు. రాడని తెల్సుకొన్న తర్వాత చల్లబడ్డారు.

ఆంధ్రసేన రాష్ట్రసమావేశం

3 తేది 'ఆంధ్రసేన' రాష్ట్రకార్యవర్గ సమావేశం టౌనుహాల్లో రాష్ట్రాధ్యక్షుడు శ్రీ సూదాల [illegible]రామ్ అధ్యక్షతన జరిగింది. 12 జిల్లాల నుండి ప్రతినిధులు హాజరయ్యారట. బి. వి. సుబ్బారెడ్డి తన షరతులు నెరవేరకముందే, చెప్పిన మాట తప్పి ప్రజలను మభ్యపెట్టి, ఢిల్లీకి వెళ్లడం ఆంధ్రజాతి ద్రోహంచేయడమేనని, మార్చి 10 తేదిలోగా శాసనసభను సమావేశపరచకపోతే ప్రత్యేకవాదులైన శాసనసభ్యులు సమావేశమై రాష్ట్ర విభజనకు అనుకూలంగా తీర్మానించాలని; ఆ తీర్మానాన్ని రాష్ట్రపతి అంగీకరించకపోతే

— [illegible] 4 వ పేజీలో

పల్లెలు

(8 వ పేజీకొరవ)

ఉపన్యసించారు. పోస్టల్ ఇన్‌స్పెక్టరు శ్రీ ఆర్. రామచంద్రయ్య వందన సమర్పణం చేశారు.

[illegible]దిసంటపాళెం, పల్ పోస్టాఫీసుకింద వంటపాళెం, అపూస, చౌడుశలపాళెం, తిరుమలమ్మపాళెం, గడుకూరిపాళెం, ఇర్కపాళెం, కాటకర్లపాళెం, బ్రాంచి ఆఫీసులు చేరుతున్నాయి.

పేరు టపాతోపు- తపాలాపెట్టెకూడాలేదు!

నర్తురాజుపాళెకు ఒక మజరా వుంది. పేరు టపాతోపు. పూర్వం [illegible]— నెల్లూరు మధ్య తపాలాసంచులు ఇక్కడ మార్చుకునేవారట. అందువల్ల టపాతోపు అని పేరువచ్చింది. అటువంటి వూళ్ళో ఇప్పుడు సాదా తపాలాపెట్టెకూడాలేదు. ఉత్తరముక్క పోస్టుచేయాలన్నా ఒకటిన్నర మైలుదూరం నర్తురాజుపాళెంపోయి పోస్టు చేయాలి. జనాభా 500. చదువుకున్నవారు, ఉద్యోగస్తులు వున్నారు. దయచేసి వీరికి ఒక తపాలుపెట్టె అయినా ప్రసాదించండి— అంటున్నారు ఆర్. ఎం. పి. వస్తాదయ్య.

కావలి ముస్లింయువకులు

కావలిలోని ముస్లిం యువకులు చేరి 'కావలి యూత్ అసోసియేషన్' పేరుతో ఒక సంఘం స్థాపించుకొన్నారు. 4 తేది ఎం. ఎల్. ఎ. శ్రీ కొండపనాయుడు ప్రారంభోత్సవం జరిపారు. శ్రీ వేమిరెడ్డి [illegible]రెడ్డి అధ్యక్షతవహించగా, షేక్ అహమ్మద్ షరీఫ్ ఉపన్యసించారు.

అసోసియేషన్ అధ్యక్షుడుగా శ్రీ ఎం.కె. బాబర్ హుసేన్, సెక్రెటరీగా శ్రీ ఎం. డి. గౌస్‌బాషా ఎన్నుకోబడినారు.

ప్రాంతీయ చిత్రాలే ఉత్తమ చిత్రాలు!

కన్నడ నటుడు, దర్శకుడు, రచయిత గిరీశ్ కర్నాడ్ అభిప్రాయాలు

ఎదుగూబొదుగూలేని దౌర్భాగ్యపు తెలుగుసినిమాల పరిశీలించిన పురాణం అవతలపెట్టి, అఖండమైన ప్రతిభతో, శాస్త్రీయమైన అనూహ్యంతో ముందుకు వెళ్తున్న ఇరుగుపొరుగులవారిగూర్చి చెప్పుకొందాం. మన చెత్తసరుకు నుగూర్చి ఎంత రాసినా చేతులు నొప్పిపెట్టాల్సిందేకాని ప్రయోజనశూన్యం. మసాలా ఫార్ములా చిత్రాలు, రెడీమేడ్ సన్నివేశాలు, కాట్లాపీసు సూత్రాలతప్ప మరొకటి కనిపించదు. సాంకేతికప్రాభవంతో వాస్తవిక దృష్టితో సినిమాలుతీసే దమ్ములు మన వాళ్ళలో కలికానికైనా కనిపించవు. ఏ ఒక దర్శకుడో ఎక్కడో ఓనగూడంగా కొంత శక్తిసామర్థ్యాలుంటే వుండవచ్చు; కాని వాటిని ప్రదర్శించగలిగే ధైర్యసాహసాలు తెలుగు మార్కెట్లో బొత్తిగా దొరకవు. ఇన్నేళ్ళనుంచి తామరతంపరగా సినిమాలు పుట్టుకొస్తున్నాయి, కనకవర్షం కురిపించుకొంటున్నాయికదా; వాటిలో ఒక్కగానొక్కటైనా అంతర్జాతీయస్థాయిని చేరుకొందా? పోనీ అఖిలభారతస్థాయిలో గుర్తింపైనా పొందగలిగిందా? ఇది నిజంగా మనకు సిగ్గుచేటుకదా! ఇంతమంది దర్శకులు, నటులు, నిర్మాతలు వున్నారు; ఒక్కరైనా శాస్త్రీయ దృక్పథంతో 'సినిమా' అనే కళాప్రక్రియను అర్థంచేసుకొన్నారా?

ఎందుకింత చెప్తున్నానంటే-మన పొరుగున వున్న కన్నడ చిత్రపరిశ్రమనే తీసుకోండి. అది నిన్న మొన్ననే తలెత్తింది. దానికి మార్కెట్ లేదు; చెప్పుకోతగిన వనరుల్లేవు; అనేకలోట్లేవి; చిన్న పరిధి. ఐతేమేం? రెండు మూడేళ్ళుగా కన్నడ చిత్రరంగం వసోన్నతంగా అభివృద్ధిచెందుతూంది. కొత్తతరం నటులు, నిర్మాతలు, దర్శకులు వచ్చారు. ధనార్జనే ధ్యేయంగా పెట్టుకోకుండా, 'మంచి చిత్రాలు తీస్తాం, ప్రేక్షకులను మోసగించకుండా సహజమైన ఉత్తమచిత్రాలనందిస్తాం, అందుకు తగిన ప్రతిఫలం తీసుకొందాం' అనే దృష్టితో సినిమాలు తీస్తున్నారు.

పెళ్ళి 'సంస్కార' అఖిలభారతస్థాయిలో అవార్డు పొందడమేకాదు; అంతర్జాతీయ చిత్రోత్సవాల్లో బహుమతులు పొందింది. 'వంశవృక్ష' దర్శకత్వానికి రాష్ట్రపతి బహుమతి లభించింది. ఇలా ఎన్నో చిత్రాలు బహుళ ప్రశంసలకు పాత్రమౌతున్నాయి చివరికి తెలుగు, హిందీ చిత్రాలకు మాతృకలుకూడా అవుతున్నాయి.

కన్నడ చిత్రరంగంలో బహుముఖ ప్రజ్ఞాశాలి అనదగినవాడు గిరీశ్ కర్నాడ్. ఆయన నటించిన మొట్టమొదటి చిత్రం 'సంస్కార'. దర్శకత్వం వహించిన ప్రథమ చిత్రం 'వంశవృక్ష'. 'సంస్కార'లో గిరీశ్ 'అతని నటింప శక్యమే' అన్నట్టు నటించాడు. పాత్రలకు జీవం పోయగలమంటారే-అది గిరీశ్ నటనలోనే నాకు కనిపించింది. ఆ చిత్రానికి మాటలు రాసిందికూడా ఆయనే.

ఇప్పుడు గిరీశ్కు అఖిలభారతఖ్యాతి వచ్చింది. రెండు మూడేళ్ళలోనే ఆయన ప్రథమశ్రేణి కళాకారునిగా గుర్తింపు పొందాడు. ఇటీవల 'టైమ్స్ వీక్లీ' ఆయనతో ఇంటర్వ్యూ జరిపింది. 'సినిమా' పట్ల తన కున్న అభిప్రాయాలను గిరీశ్ ఆ ఇంటర్వ్యూలో చర్చించాడు.

గిరీశ్ కర్నాడ్ కన్నడ నాటకరంగంలో గణనీయమైన మార్పు తెచ్చిన ప్రయోక్త. ఆయన రాసిన 'తుగ్లక్', 'హయవదన' బహుళ ప్రచారాన్ని పొందడమేగాక, అవార్డులనుకూడా తెప్పకొన్నాయి. ఇటీవలనే గిరీశ్కు కేంద్రనాటక అకాడమీ అవార్డుకూడా లభించింది. తాను నటుడుగా కన్నా, చిత్రదర్శకుడుగా కన్నా, నాటకకర్తగానే గుర్తింపబడాలని ఆయన కోరికట. సినిమా ప్రవేశానికి నాటకరంగం ఒక మెట్టుగా వుంటున్న ఈ రోజుల్లో 'నాటకరంగమే నా అభిమాన రంగం' అని చెప్పుకోవడం విశేషమే!

ఇక 'టైమ్స్ వీక్లీ' ఇంటర్వ్యూలో గిరీశ్ వెల్లడించిన కొన్ని అభిప్రాయాలను చూద్దాం-

ప్రేక్షకుడికి ప్రాథమికంగా వినోదాన్నిచ్చే విధంగా వుండాలి సినిమా- అంటాడు గిరీశ్. ప్రేక్షకుల ఆలోచనలను ప్రేరేపించేదిగా వుండాలని ముందుముందు భావించిన ప్రెడ్ కొంతకాలం తర్వాత తన అభిప్రాయాన్ని మార్చుకొని, వినోదానికే ప్రాధాన్యతివ్వాలన్నాడు. భారతదేశంలో అలాంటిచిత్రాలకే అవకాశముంది. ఒకచిత్రాన్ని ప్రేక్షకులు అసహ్యించుకొన్నా పర్వాలేదుకాని, అర్థంకాలేదని మాత్రం ఫిర్యాదు చేయకూడదు. కాని సాంఘిక పరిస్థితులను వ్యాఖ్యానించకుండా వుండేందుకు వీల్లేదు. అంతకన్నా ముఖ్యమైంది-భారతీయత అంటే ఏమిటో నిజంగా నిర్వచించే చిత్రాలు రావడం. 19వ శతాబ్దపు రష్యా రచయితలలాగా, సమకాలీన జపనీస్ రచయితల్లాగా సాంస్కృతిక గందరగోళంలోనూ, అస్పష్టతలోనూ తమను తాము తెలుసుకొనే ప్రయత్నం, తమ జాతీయతను తాము అర్థంచేసికొనే ప్రయత్నం జరగాలి. మనలో యిప్పుడు అసహనం, అశాంతి ప్రబలమౌతున్నాయి. మన దైనందిన జీవితాల్లో హింసాయుత ప్రవృత్తి అంతర్లీనంగా పెరిగిపోతూంది. ఏదోసమయంలో అది ప్రేలిపోయే ప్రమాదమూ కనిపిస్తూంది. వ్యక్తిగత జీవితాల్లో కనిపిస్తున్న ఈ దోరణిని ఇతివృత్తంగా సత్యజిత్ రే ఒక్కడే చిత్రాలు తీశాడు. ఐతే హింస అయినా కాస్త యిరకాటంలో పెట్టేట్టుంది; దాన్ని తొలగదోసుకొంటాడు.

సామాజిక జీవితంలోని ఈ హింసా ప్రవృత్తిని అర్థంచేసికొని, అది బయటపడి కార్యరూపం ధరించే పరిస్థితులను అవగాహన చేసికొంటే- సమాజంమీద ఎన్ని వ్యాఖ్యలైనా చేయడానికి, అభిప్రాయాలు వ్యక్తంచేయడానికి అవకాశముంటుంది.

పాటలు, డాన్సుల ఆధిక్యతతో సహజత్వం లోపించే హిందీ చిత్రాలపట్ల 'సంస్కార' తీసేరోజుల్లో కంపరంపుట్టేది. కాని 'వంశవృక్ష' నిర్మాణ సమయంలో అంతటి యేవగింపు అనవసరమనిపించింది. జనసమూహాలకి సంబంధించిన ఎందులోనైనా- నాటకమేకానివ్వండి, మతసమావేశాల్లోనే కానివ్వండి, రాజకీయ సభల్లోనే కానివ్వండి- నృత్యసంగీతాలు అంతర్భాగంగా వుంటాయని అనిపించింది. ప్రేక్షకులపట్ల అలక్ష్యభావం కల్గివుండడం ఆత్మహత్యాసాదృశ్యమే అవుతుంది.

నాటకరంగానికి సినిమాకు చాలా తేడా వుంది. నాటకం ప్రదర్శించేకొద్దీ మెరుగవుతుంది; అభివృద్ధి చేసుకోడానికి అవకాశముంటుంది. మన సంగీతంలాగానే, మన నాటకరంగంకూడా యిప్పటికి అభివృద్ధిపైనే ఎక్కువగా ఆధారపడింది. అదీగాక, ప్రేక్షకులతో ప్రదర్శకులకు ప్రత్యక్షసంబంధముండటంకూడా ఈ అభివృద్ధికొక కారణం. సినిమాలు అట్లాకాదు. సుసాన్ సన్‌టాగ్ అన్నట్లు సినిమాలు 'ఫినిష్డ్‌గూడ్స్'. వాటి తయారీ పూర్తయిన తర్వాత, మార్పుకు అవకాశంలేకుండా ప్రేక్షకులముందుకు వస్తాయి. మళ్ళీ అదే చిత్రాన్ని మెరుగుపరచడానికి అవకాశం లేదు. ఇది సినిమా ప్రక్రియలో లోపం.

ప్రాంతీయ చిత్రాలద్వారానే ఉత్తమ కళాఖండాలను సృష్టించవచ్చు. హిందీ చిత్రాలుకూడా ప్రాంతీయ వాతావరణానికే పరిమితంకావాలి. అలాటి ప్రాంతీయ చిత్రాలకు, వ్యాపారదృష్టితో తీసే చిత్రాలకన్నా యెక్కువ విలువలుంటాయి. ఏ ప్రాంతానికి సంబంధించిన సమస్యలను దైనందిన జీవితాలను ఆ ప్రాంతీయ చిత్రాలు ప్రతిబింబించాలి. అప్పుడే ఆయా ప్రాంతీయులకు వాటిపట్ల అభిమానం కల్గుతుంది. తమకు సన్నిహితమైన జీవితాన్ని చిత్రంలో చూడడంతో, అది తమకు సంబంధించిన చిత్రంగా వాళ్ళు గుర్తిస్తారు.

గిరీశ్ తర్వాతి చిత్రం 'కాడు' దాన్ని తన భావాలకు అనుగుణ్యంగా తీయడానికే గిరీశ్ ప్రయత్నిస్తున్నాడట. అందులో రాజీలేమీ వుండవని, అయితే డబ్బుసంపాదించడంకూడా దృష్టిలో వుంచుకొంటున్నానని అంటాడు. డబ్బు సంపాదించడమంటే చవకబారు దృశ్యాలు ఇక్క దికపుడు, అంగప్రదర్శనతో అనికాదు గిరీశ్ ఉద్దేశం. చిత్రం పెట్టుబడి తిరిగి చేతికిరావాలంటే 'ఎ' క్లాసు సెంటర్లలో విజయవంతంగా పోవాలి. ఆ సెంటర్లలో ఎక్కువభాగం విద్యావంతులైన ప్రేక్షకులు. వారి అభిరుచులకు తగినవిధంగా చిత్రం నిర్మిస్తే ఆర్థికంగా నష్టపోదు.

చలనచిత్ర రంగంలో వస్తున్న కొత్త మార్పులను గిరీశ్ అభినందిస్తూ, యితరులు ఎవరూ ప్రయత్నించని విధానాలను ప్రవేశపెట్టడం హర్షించాడు. భువన్ షోమ్, కంకు, ఆపీ రోటీ లాంటి చిత్రాల్లో భారతీయ జీవితానుభవాన్ని కొత్తకోణం నుంచి పరిశీలించడం జరిగింది. 'న్యూవేవ్', 'ఆల్టర్నేట్ సినిమా' వగైరా నినాదాలు యూరప్‌లో పుట్టాయి; కాబట్టి అవి యూరప్ చిత్రనిర్మాతలకు సంబంధించినవి, ఇండియాలో వాటిని అనుసరించడం విదేశీ పద్ధతులను సమర్థించడమేనని దురభిప్రాయం పాతుకుపోయింది ఏమైనా ఈ పద్ధతులు తాత్కాలికమైన ప్రయోగాలకు పనికివస్తాయి; కాని ప్రయోగం అన్నది సంప్రదాయాల్లో మార్పు తేవడానికి పునాది కావాలి.

ఇవీ-గిరీశ్ అభిప్రాయాలు. ప్రాంతీయ చిత్రాలను గురించి ఒక్కమాట. తెలుగు భాషాచిత్రాలన్నీ తెలుగు చిత్రాలు కావు. వాటిలో కనిపించేది తెలుగువేషం కాదు, తెలుగు వాతావరణంకాదు, తెలుగు జీవితం కాదు, తెలుగుదేశ సమస్యలుకావు. తెలుగు మాట్లాడేవారి ఆచారవ్యవహారాలు, సంస్కృతి ఇతర భాషలవారికి వుండవు. తెలుగుచిత్రం అన్నతర్వాత తెలుగు జీవితాన్ని ప్రతిబింబించాలి. అప్పుడే దానికొక ప్రయోజనం. అందువల్లనే గిరీశ్ ప్రాంతీయ చిత్రాలనుగురించి ఎక్కువగా చెప్తాడు. ఈ ఒక్క అంశాన్నైనా మనవాళ్ళు గుర్తించి, ఆచరించగల్గితే మనకు మంచి చిత్రాలొచ్చే అవకాశముంటుంది.

ప్రయోజనాత్మక చిత్రం- 'బాలమిత్రుల కథ'

చిత్ర సమీక్ష

గ్రిద్దలూరు గోపాలరావు

నాగరికత వెలుగులో నిగనిగలాడే నగరాలలో, పంచాయితీ రాజ్యపాలనలో వెలవెలాబోయే పల్లెటూళ్ళలో యీనాడు వినిపించేది, కనిపించేది స్వార్థం. క్రూరంగా ఆడేది, వికృతంగా పాడేది దారుణహింస.

లోకరీతిని, పాపభీతిని మన సమాజం పూర్తిగా విస్మరించింది. నీతి, నిజాయితీమీద నిలబడే వ్యక్తి నూటికి ఒక్కడు గూడా కనిపించటంలేదు. ఎక్కడో ఒక్కడు అవినీతిని, అన్యాయాన్ని ఎదిరించి ఆహుతైపోతున్నాడు.

ఈ విధానాన్ని యింతవరకు మన తెలుగు సినిమా నిర్మాతలు రకరకాల రూపాల్లో వెండితెర కెక్కించారు. ఇప్పుడు యస్. భావనారాయణ నిర్వహణలో గౌరి శేషు కంబైన్సువారు 'బాలమిత్రులకథ'లో ఈ వ్యవస్థను మరొక కోణంలోచూపారు.

ఈ చిత్రంలో చూపిన మోసాలు, హింసలు మనకు పాతవే అయినా వాటిని చూపిన పోకడలో నూతన పంథా కనిపిస్తుంది. చీడపురుగులతో లుకలుకలాడుతూ పతనావస్థలో వున్న మనసమాజానికి 'బాలమిత్రులకథ' ఒక క్రిమిసంహారి.

ఈ చిత్రంలో మరో విశేషముంది. స్నేహానికి వుదాత్తమైన ఒక అర్థం చూపబడింది. మనిషితో కాక మనసుతో చేసే స్నేహం శాశ్వతమని, దానికి జాతి మత భేదాలు, ఎత్తు పల్లాల నియమాలు లేవని నిరూపించబడింది. సమాజపు సమతకు ఒక సోపానంగా రూపొందింది.

ధర్మయ్య, సత్యం వీధిబడిలో చదివే బాలురు. ప్రాణస్నేహితులు. ధర్మయ్య ఒక పాలేరు కొడుకు, సత్యం ఒక భూస్వామి బిడ్డ. సర్కస్ చూచేందుకు సత్యం తల్లి శాంతమ్మ డబ్బివ్వలేదని ధర్మయ్యను ఆమెతో ఒక అబద్ధం చెప్పమంటాడు సత్యం. గోపురం మీదనుంచి సత్యం దూకి చావబోతున్నాడని చెప్పమంటాడు. ధర్మయ్య అలాగే చెప్తాడు. శాంతమ్మ ఆ వార్త విని గుండె ఆగి చనిపోతుంది. తాను ఆడిన అబద్ధం కారణంగా తల్లిలాంటి శాంతమ్మ చనిపోయిందని ధర్మయ్య బాధపడతాడు. తన పొరపాటుకు ప్రాయశ్చిత్తంగా జీవితంలో ఎప్పుడూ అబద్ధమాడనని, శాంతమ్మ సమాధి దగ్గర ప్రతిజ్ఞ చేస్తాడు ధర్మయ్య. సత్యంగూడా అదే ప్రతిన బూనతాడు.

ఈ బాలమిత్రులు చెప్పే నిజాలు, స్వార్థంబలిసిన ఆవూరి పెద్దలకు, సర్పంచ్ పాపయ్యకు కంటకప్రాయమవుతాయి. ఈ యిద్దరు మిత్రులను వారి తల్లిదండ్రులు అంతస్తుల అహంతో నిర్బంధంగా వేరు చేస్తారు కాని వారిద్దరు ఒకరాత్రి పారిపోయి బస్తీ చేరుకుంటారు. అక్కడా నిజం చెప్పటంతో అనేక సమస్యల నెదుర్కొంటారు.

ధనికవర్గాన్ని హతమార్చి సమాజాన్ని సుందరసమతాలయం చేయాలనుకున్న విప్లవకారులకు యీ బాలమిత్రులు తటస్థపడతారు. అక్కడా 'నిజం' వీరిని చాలా తంటాలుపెడుతుంది.

అనేక దారుణాలు చేసే సర్పంచ్ పాపయ్యను పరమపదం పంపాలని విప్లవకారులు ప్రయత్నిస్తారు. ఆ రహస్యం బాలమిత్రులు పాపయ్యకుతెలుపుతారు. అతన్ని పోలీసుల సహాయంతో కాపాడతారు. విప్లవకారులు పోలీసులచేతుల్లో హతమవుతారు. పాములాంటి పాపయ్య బాలమిత్రుల నీతినిజాయితీలతో కనువిప్పు పొందుతాడు. ఇదీకథ.

ఒక దృక్పథం, పరిశీలన, ప్రయోగం, ఫలితంగల ఒక ప్రయోజనాత్మక చిత్రం బాలమిత్రుల కథ.

చిత్రంలో రెండు దృక్పథాలతో కూడుకున్న ఉద్యమాలు నడిపారు. ఒకటి వుద్యమమంటే ఉద్రేకమనే దృక్పథం. మరొకటి ఆశయాలతో అన్యాయాన్ని సూటిగా ఎదిరించే శాస్త్రీయమైన చైతన్య మార్గం. విప్లవదృక్పథం, యిటీవల ఆంధ్రలో ధనికవర్గాన్ని భయకంపితులను చేసిన "నక్సలైట్" ఉద్యమాన్ని గుర్తుచేస్తుంది. మరొకటి గాంధీమార్గాన్ని జ్ఞప్తికెస్తుంది. విప్లవదృక్పథం మోతాదు చిత్రంలో ఎక్కువపాళ్ళలో కనుపించదు. దాని వ్యగ్రరూపం సెన్సారు కత్తెరకు ఎరై పోయినట్టుంది. అందుచేతనేమో చిత్రం రెండవభాగం కొంత వెలితిగా కనుపిస్తుంది.

చిత్రం మొదటిభాగం పటుత్వంతో నడుస్తుంది. సున్నితమైన సన్నివేశాలు గూడా చురకత్తిలా చూపబడ్డాయి. ముఖ్యంగా, సర్పంచ్ పాపయ్య యీనాటి బస్తాల్లో వున్న కల్తీచేశాడన్న నిజాన్ని చెప్పిన ధర్మయ్యను అతనితండ్రి కోటయ్య చావగొట్టి యింటినుంచి గెంటటమూ, ధర్మయ్య యింటలోకూర్చొని ఏడవటం, కొంతసేపటికి ఏడుపు ఆగిపోగానే అంతరాత్రిలో ఏమయ్యాడోనని ధర్మయ్యను వెతుకుతూ కోటయ్య అగ్గిపుల్ల వెలుగులో బయలుదేరటం, ధర్మయ్య భూషయ్య గొడ్లదొడ్లో వున్నాడని సత్యంద్వారా తెలుసుకొని కోటయ్య అక్కడికిపోవటం, అగ్గిపుల్ల వెలుగులో వెతుకుతుండగా అక్కడవున్న గడ్డి తగలబడటం, కోటయ్య ఉక్రోషంతో గొడ్లదొడ్డి తగలబెట్టాడని భూషయ్య అతన్ని కొట్టటం- యీ సన్నివేశాలు ఒకటివెంట ఒకటి విసుగుగానవడి చిత్రానికి మంచి విలువను చేకూర్చాయి. దర్శకుడు వరప్రసాదరావు ప్రతిభకు యీ సన్నివేశాలు మచ్చుతునకలు. బాలమిత్రులను నిర్బంధంగా విడదీసిన సన్నివేశంగూడా హృదయాన్ని తాకుతుంది.

ధర్మయ్య, సత్యం పాత్రలు పాలేరు కోటయ్యపాత్ర ప్రేక్షకుల హృదయాల్లో నిలిచిపోతాయి. మిగతాపాత్రలకు అంతగా ప్రాముఖ్యత లేదు. ధర్మయ్యపాత్ర ధరించిన బాలనటుడు అందరూ మెచ్చుకోతగ్గ స్థాయిలో నటించాడు. అతని ముఖంలో మంచి భావవ్యక్తీకరణ కనుపించింది. సత్యంపాత్రలో మరో బాలనటుడు కొంచెరు ధనికబిడ్డల్లో కనుపించే చేతనాలసతను, అనవసర్ధత సమర్థనీయంగా చూపాడు. సహజనటనకు నిర్వచనం గుమ్మడి- అని నిరూపించాడు, పాలేరు కోటయ్యపాత్రలో గుమ్మడి. జగ్గయ్య, నాగభూషణం, మిక్కిలినేని, కృష్ణంరాజు, రాజబాబు గారి

— కొనవ 7 వ పేజీలో

మెట్టవ్యవసాయం- పరిశోధనాకృషి

మన దేశములో సాగులో వున్న 14 కోట్ల హెక్టారుల నేలలో సుమారు 3 కోట్ల హెక్టారుల నేలకు మాత్రమే నీటిపారుదల వసతి వుంది. తక్కిన నేలలో వర్షాధారము పైననే వ్యవసాయము చేయబడుతూంది. కాని, తరచు ఈ ప్రాంతములు వర్షాభావమునకు లోనౌతున్నాయి. ఋతుపవన వర్షములు ఆలస్యముగా ప్రారంభించుట, కొన్ని ప్రాంతములలో అసలు వర్షములు లేకపోవుట, కొన్ని ప్రాంతములు వరదలకు, తుఫానుకు లోనగుటవలన పంటలు చాలావరకూ దెబ్బతిన్నాయి. వేరువేరు శీతోష్ణపరిస్థితులు, భూసార పరిస్థితులు కలిగిన సువిశాలమైన మనదేశములో వివిధ ప్రాంతములలో వ్యతియేకా ఈ సమస్యను తీర్చుకొనవలసి వస్తూంది. అందుచేత ఆయాపరిస్థితులకు తట్టుకొనగలిగే పంటలను పండించుట, వీటికి తగిన వ్యవసాయ పద్ధతులను అవలంబించుట తక్షణ కర్తవ్యముగా ప్రభుత్వముచే నిర్ణయించబడింది. ఈ నిర్ణయముననుసరించి మెట్టప్రాంతములకొరకు, ఒక మోస్తరు మెట్టప్రాంతములకొరకు, వర్షపాతములను నీటిముంపుకు గురియ్యే ప్రాంతములకొరకు వ్యవసాయాభివృద్ధి ప్రణాళికకు 1970-71 బడ్జెటులో కొంత సొమ్ము కేటాయించబడినది.

ఈ ప్రణాళికననుసరించి దేశములోని వివిధ ప్రాంతములలో 24 పరిశోధనా కేంద్రములు నెలకొల్పబడినాయి. దీనిలో ప్రతి పరిశోధనా కేంద్రము ఒక్కొక్క పైలెట్ అభివృద్ధి పథకముక్రింద 3,000 హెక్టారులనేల రాగలదని అంచనా వేయబడినది. దీనివలన దేశములోని వివిధ ప్రాంతములలోని భూసారవాతావరణ పరిస్థితులకు తగిన మెట్టప్రాంతముల వ్యవసాయాభివృద్ధికి తగిన దోహదము కలుగగలదు. ఈ పైలెట్ అభివృద్ధి పథకము క్రింద ప్రవేశపెట్టబడిన వ్యవసాయ పద్ధతుల ననుసరించి ఆయాప్రాంతముల తక్కిన రైతులుకూడా లాభము పొందగలరు. ఈ రైతులకు కావలసిన విత్తనములు ఎరువు మొదలైనవాటికి తగిన పరపతి సౌకర్యములుకూడా కలగచేయబడతాయి. ఇటువంటి ప్రాంతముల అభివృద్ధితో పాటు వ్యవసాయ పట్టభద్రులకు, పశువిజ్ఞాన శాస్త్ర పట్టభద్రులకు స్వయముగా తమ తమ వృత్తులను చేపట్టే అవకాశము కలుగుతుంది.

వర్షాధారముతో పండింపబడే విస్తృతమైన ప్రాంతములలో మనకు చిరుధాన్యములు, కాయధాన్యములు ఇతర ఆహారధాన్యములు లభించుటయేకాక మన దేశములో పండే ప్రత్తి, నూనెగింజల ఉత్పత్తిలో అత్యధికభాగము ఈ ప్రాంతములనుండియే లభిస్తూంది. అందుచేతనే మనదేశపు ఆర్థిక ప్రగతికి ఈప్రాంతముల అభివృద్ధి అత్యంత ప్రధానమైంది.

ఇదివరకలో వాతావరణ పరిస్థితుల ప్రతికూల ప్రభావమువలన ప్రత్తి ఉత్పత్తి తగ్గిపోయింది. అయితే, ఇటీవల ప్రవేశపెట్టబడిన సంకర ప్రత్తి రకములద్వారాను ఎక్కువ పంటనిచ్చే ఇతర ప్రత్తి రకముల ద్వారాను ఈప్రమాదము తొలగిపోయింది. అదేవిధముగా నూనెగింజల ఉత్పత్తి కూడా ఎక్కువగా వేరుశెనగపై ఆధారపడివుంది. వేరుశెనగ ఉత్పత్తి తగ్గిపోయినపుడు నూనెగింజల విషయములో మన దేశము క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొనవలసి వస్తూంది. కాని, ఇటీవల ప్రవేశపెట్టబడిన ప్రొద్దుతిరుగుడు రకముద్వారా ఈ లోటును చాలాభాగము భర్తీ చేయుటకు అవకాశము కలిగింది. వేరుశెనగ ఉత్పత్తి తగ్గినప్పుడు శీఘ్రముగా కోతకువచ్చే ప్రొద్దుతిరుగుడు పంటద్వారా నూనెగింజల ఉత్పత్తి పెంచవచ్చును. వర్షాధారముతో పంటలను పండించే ప్రాంతములలో ప్రొద్దుతిరుగుడు సేద్యము ఎంతో లాభదాయకముగా వున్నట్టు తేలింది. అదేవిధముగా సంకరజొన్న, సజ్జరకములు నీటిపారుదల సౌకర్యము లేచోట్లకూడా మంచి పంటలనిస్తున్నట్లు నిరూపించబడింది. అందుచేత మెట్టప్రాంతములలోని రైతులు సంకరజొన్న సజ్జరకములను ఎక్కువగా వుపయోగించాలి.

వర్షఋతువులోను వాతావరణ పరిస్థితులు రైతులకు అనుకూలముగా వుంటాయని చెప్పలేము. అందుచేత వ్యవసాయ శాస్త్రజ్ఞులు, వాతావరణ శాస్త్రజ్ఞులు విస్తరణ కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసి, ప్రధానమైనపంట నష్టమైనప్పుడు దానికి ప్రత్యామ్నాయముగా శీఘ్రముగా కోతకు వచ్చే వర్షాభావమునకు తట్టుకొనేరకములను పండించుటలో రైతులకు తోడ్పడాలి. దీనికి సరిపడిన విత్తనములు ముందుగానే నిలువచేసి, సిద్ధముగావుంచాలి.

కొన్ని ప్రాంతములలో రైతులు అనేక సంవత్సరములుగా పండించే పంటలనే ఎంతతక్కువ పండినా పండించుచున్నారు. ఈనేలలలో వర్షాధారముతో పండించే వరి, గోధుమపంటలు హెక్టారుకు 5 క్వింటాలకంటె ఎక్కువపండుటలేదు. ఇటువంటి నేలలలో కాయధాన్యములు, నూనెగింజలు మొదలైనవాటిని పండించికాని, పండ్లచెట్లను నాటికాని ఎక్కువఆదాయము పొందవచ్చును. ఆయాప్రాంతములలోని రైతులు ఈమార్పుకు అలవాటుపడునట్లు చేయాలి.

కాయధాన్యపు పంటలు తమకు కావలసిన నత్రజనిని తామే ఉత్పత్తిచేసుకొనునట్లు తృణధాన్యపువంటలుకూడా తమకు కావలసిన నత్రజనిని ఉత్పత్తిచేసుకొనే అవకాశముపై అభివృద్ధిచెందినదేశములలో అనేక పరిశోధనలు జరుగుతున్నాయి. అధిక సంఖ్యాకులు వ్యవసాయముపై ఆధారపడివుండే మన దేశములో 1981 నాటికి కూడా 100 కి 70 మంది పనివారలు వ్యవసాయముపైననే ఆధారపడవలసి వుంటుందని అంచనావేయబడింది. అందుచేత ఆధునిక విజ్ఞానశాస్త్ర ప్రయోజనములను వ్యవసాయరంగములో ఉపయోగించుకొనినప్పుడే తగినప్రగతిని సాధించగలుగుతాము [ఐ. సి. ఎ. ఆర్]

వివిధ నేలలకు తగిన చెరకు రకాలు

1970-71లో విడుదలైన చెరకు రకాలలో 41 కో-రకాలు, 13 కో-ఎస్ రకాలు, కో-జె, కో-ఎల్ రకాలు, 13 బి. ఒ. రకాలు (బీహార్ రాష్ట్రమునుండి విడుదలైనవి) 3 ఐ. పి. మరియు హెచ్. ఎమ్ రకాలు (మైసూర్ రాష్ట్రము నుండి విడుదలైనవి) ప్రశస్తమైనవి

ఈ చెరకు రకాలలో అనుకూలమైన అనేక లక్షణములు వుండుటచేత దేశవ్యాప్తముగా రైతులు వీటిని ఉపయోగించడం మొదలుపెట్టారు

వీటిలో దక్షిణప్రాంతములో పండించే కో-419, కో-62175 మొదలైన రకాలు, ఉత్తరప్రాంతములో పండించే కో-1148, కో-1158 మొదలైన రకాలు ఎక్కువ దిగుబడి నిస్తున్నాయి. తక్కినవి చెరకు ఆడే ఋతువు తొలిరోజులలో ఎక్కువ దిగుబడి నిస్తున్నాయి. వీటిలో కో-658 రకం చెరకు తమిళనాడులో ఎక్కువ వ్యాప్తిలో వుంది.

అదేవిధముగా ఆంధ్రప్రదేశ్‌లో కో-997 రకం చెరకును విశేషముగా పండించుతున్నారు ఉత్తరప్రాంతములో చెరకు ఆడే ఋతువు తొలిరోజులలో వచ్చే కో-336, కో-జె-58 రకాలు ఎక్కువ వ్యాప్తిలోవున్నాయి.

ఈ చెరకు రకాలలో కొన్ని ముఖ్యమైన చీడలకు తెగుళ్ళకు కొంతవరకు తట్టుకొనగలుగుతున్నాయి చెరకుపంటకు తీవ్రమైన నష్టమును కలిగించుతూవున్న ఎర్రకుళ్ళు తెగులుకు తట్టుకొనగలిగే రకములలో కో-1148, కో-1007, కో-62403, కో-6811 రకములు ముఖ్యమైనవి

ఐ. సి. ఎ. ఆర్.

కాటుక తెగులుకు తట్టుకొను రకములలో కో-527, కో-449 రకములు ముఖ్యమైనవి. కో-449 రకము కణుపు తొలుచు పురుగును అరికట్టగలిగే స్వభావము కలది. కో-421, కో-617, కో-775 రకములు మొవ్వుతొలుచు పురుగును చాలావరకూ అరికట్టగలుగుతున్నాయి.

వ్యాప్తముగా విస్తృతప్రాంతములలో వాణిజ్యపు పంటగా పండించే చెరకు రకములలో కొన్ని వర్షాభావమునకు తట్టుకొనగలిగే రకములు, కొన్ని హిమపాతమునకు తట్టుకొనగలిగే రకములున్నాయి. వర్షాభావమునకు తట్టుకొనగలిగే రకములలో కో-1148, కో-997, కో-312, కో. ఎస్ 510 మొదలైన రకములు ముఖ్యమైనవి. వీటిలో కో-1148, కో-312 రకములు హిమపాతమునకుకూడా తట్టుకొనగలవు

కో-785 రకము వరదలకు తట్టుకొనగలదు. కో-1157, కో. ఎస్ 510 రకములు నీటిముంపుకు తట్టుకొనగలవు.

కొన్ని చెరకు రకములు పంచదార ఫ్యాక్టరీలలో ఆలస్యముగా ఆడినాకూడా ఎక్కువ దిగుబడి నిచ్చే స్వభావము కలిగి వున్నాయి. వీటిలో కో-740, కో-853 మొదలైన రకములు ముఖ్యమైనవి.

పైన పేర్కొనిన రకములలో ఆయా ప్రాంతములకు అనువైన రకములను రైతులు ఎన్నుకొని ఎక్కువ ఆదాయమును పొందవచ్చును. [ఐ. సి. ఎ. ఆర్.]

నెల్లూరు రాంనగర్ యువకుల నిరాహారదీక్ష

వ్యవసాయాదాయం (8వ పేజీకొరవ)

రూ	రూ	రూ	రూ	రూ
1	2	3	4	5
5000	—	—	—	—
6000	110	187	332	460
7500	275	468	729	1150
10000	550	935	1390	2300
12500	1018	1664	2253	3838
15000	1485	2325	3115	5175
20000	2875	4050	54'6	8300
25000	4600	6350	8290	11450
30000	6900	9225	11165	14951
40000	12650	15550	18065	21850
50000	19550	22450	24965	29900
70000	34500	37975	41065	46575
80000	42550	46313	49690	55200
90000	51175	54938	58315	64400
100000	59800	63850	67515	79600
150000	105800	109850	113515	119600
200000	15 800	156138	160090	166750
250000	200675	205113	208965	215625
300000	249550	253888	257840	264500
500000	445050	449387	453340	460000
1000000	933800	938138	942090	948750

చిత్రసమీక్ష

(4 వ పేజీకొరవ)

పాత్రలకు న్యాయం చేకూర్చారు. ఈ చిత్రంలో హీరోయిన్ లేదు.

నాటకరచయితగానుండి ఇప్పుడిప్పుడే సినిమా రచయిత అయిన [illegible] ఈ చిత్రానికి మాటలు వ్రాశారు. బాగున్నాయి. సత్యం సంగీతం శ్రావ్యంగావుంది "గున్నమామిడి కొమ్మమీద" అనే నారాయణరెడ్డి వ్రాసినపాట బాలకోసం, సంగీతంలోను బాగుంది ఈ పాటను సాదాగాను, శోకంలోను యస్. జానకి కమ్మగా పాడింది. జానకి పాడిన మరో పాట "అమ్మా! మమ్ము విడిచిపోయావా" - అన్నదికూడా వినతగింది.

మార్చి తిథులు

10 శని	షష్ఠి	రా. 8-25 గం వ.	
11 ఆది	సప్తమి	సా 5-52	,,
12 సోమ	అష్టమి	మ. 3-18	,,
13 మంగళ	నవమి	మ 12-47	,,
14 బుధ	దశమి	ఉ. 10-29	,,
15 గురు	ఏకాదశి	ఉ. 8-27	,,
16 శుక్ర	ద్వాదశి	ఉ. 6-46	,,
	త్రయోదశి	తె. 5-25	,,

—నిమ్మగడ్డ వేంకటేశ్వరశాస్త్రి

బాకి చెల్లించుతాము

నా తండ్రి వేములపాటి సీలా ఖరం, (హెడ్‌క్లార్కు పి. ఎ. యం. హైస్కూలు నెల్లూరు) గారు 16-2-73 తేదిన చనిపోయారు. వారు ఎవరికైనా అప్పు లున్నచో ఆట్టివారు నావద్దకు నెలరోజుల లోపలవచ్చి అప్పును రుజువుచేసికొని రావలసిన సొమ్మును మావద్ద తీసికొని పోవలసిందిగా కోరుచున్నాము.

వేములపాటి శామన్‌జోన్,
24/728 వాకర్సురోడ్,
మూలపేట నెల్లూరు.

పంచాంగం

ఫాల్గుణమాసం

మార్చి 5 తేది మొదలు ఏప్రెల్ 3తేది వరకు ఫాల్గుణమాసం.

వృష్ట్యర్ఘరిష్టం

ఇందుశుక్లము ఎండలధిక మేఘాడంబర అల్పాంబదవృష్టి కృష్ణమున దేశసంస్కారభేద సామాన్యవృష్టి వడగండ్లవాన. ధరలు ఎగుడుదిగుడు, దేశీయ ఆకస్మాత్కశనిపాతం.

కాలసర్పదోషపరిమితి

1973 జూలై 8 తేది వరకు రాహుకేతు మధ్య, మండలగ్రహా రవి చంద్రులు, తారాగ్రహా కుజ, బుధ, గురు, శుక్ర, శనులు ఇమిడియున్నారు. దీ ప్రభావం దేశము చాల తారుమారు కలిగే ప్రమాదం కలదు

ఇల్లు అమ్మబడును

నెల్లూరు మండపాలవీధిలో, శైవ దేవాలయమువక్కన 75 అంకణముల స్థలము అందులో 29 అంకణముల మిద్దెకట్టడము కరెంట్, రెండు కొళాయిలుగలవు. మంచి సెంటర్, పెద్ద నర్సింగ్‌హోమ్‌నకు చాల అనుకూలము.

— వివరములకు —

యం. రామరాజు,
లైసెన్స్ బిల్డింగ్ సర్వేయర్,
రవి మెడికల్ అండ్ స్టేషనర్సు,
ట్రంకురోడ్డు - నెల్లూరు-1.

పల్లెలు

నమస్తే!

ఆరువారాలైంది మా పల్లెటూరి పాఠకులను పలుకరించి. ప్రతివారం పలుకరించాలనే మా అభిలాష; కాని వారే అందుబాటు కాలేదు! వారు అన్యథా నిమగ్నులై పోయారు. ఇప్పుడిప్పుడు మళ్లీ మామూలు లోకంలోకి వస్తున్నారు. దానికి నాందే మా ఆరువారాల తర్వాత ఈ 'పల్లెలు' పునర్దర్శనం.

* * *

వెంకటగిరి విద్యార్థి దుర్మరణం

4 తేది వెంకటగిరి గడ్డలవ్యాపారి శ్రీ పానుగోటి చినవెంకయ్య 17 ఏళ్ల కుమారుడు, ఇంటర్ విద్యార్థి హనుమంతరావు కాళహస్తినుండి రైలులో వెంకటగిరికివస్తూ ఎల్లకారు స్టేషనుకు రెండు కిలో మీటర్ల దూరంలో రైలునుండిపడి చనిపోయాడు. వెంటనే రైలును ఆపి, రైల్వే సిబ్బంది ఆ బాలుని మృతదేహాన్ని వెంకటగిరికితెచ్చి, ఆ రాత్రి తల్లిదండ్రులకు ఒప్పగించారు. ఇది ప్రమాదమో, ఆత్మహత్యో తెలియడం లేదుకాని, తల్లిదండ్రులతోపాటు ఇతరులు కూడా అతని దుర్మరణానికి కంట తడి పెట్టారు.

ఎల్. ఐ. సి. సమావేశం

3 తేది వెంకటగిరి రాజమహల్‌లో ఎల్. ఐ. సి. ఏజంట్ల సమావేశం జరిగింది. అసిస్టెంటు డివిజనల్ మేనేజరు శ్రీ కె. ఆర్. చంద్రశేఖరన్ అధ్యక్షత వహించారు.

నెల్లూరు బ్రాంచి మేనేజరు శ్రీ ఎం. సీతారామయ్య, గూడూరు అసిస్టెంటు బ్రాంచి మేనేజరు శ్రీ కె. ఆర్. పిళ్ళ ప్రసంగించారు. గత నవంబరులో వెంకటగిరి తాలూకాలో ఎక్కువ వ్యాపారం చేయించిన శ్రీ రాయసం వెంకటసుబ్బానాయుడుకు అలారం టైంపీస్ బహూకరించబడింది. మార్చిలో 3 లక్షల పాలసీలు సేకరించే ఏజంటుకు మంచి బహుమతి ఇవ్వగలమని అధ్యక్షుడు ప్రకటించారు. శ్రీ బి. తిరుపతినాయుడు వందనసమర్పణం చేశారు.

నిడిగుంటపాళెం సబ్ పోస్టాఫీసు

నిడిగుంటపాళెం బ్రాంచి సబ్‌పోస్టాఫీసుగా ప్రమోషను పొంది, గత 28 తేది [illegible] శ్రీ డి. రామకృష్ణంగారిచే ప్రారంభోత్సవం జరుపబడింది. శ్రీ బిల్లకూరు వెంకటరెడ్డి సబ్ ఆఫీసుచేసి తపాలా సౌకర్యం అభివృద్ధిచేసినందుకు పోస్టల్ శాఖాధికార్లకు ధన్యవాదములుచెప్పుతూ, త్వరలో పబ్లిక్ ఆఫీసును నెలకొల్పాలసిందిగా విజ్ఞప్తిచేశారు. పోస్టల్ సూపరింటెండెంటు శ్రీ బి. ఆర్. చలపతిరావు

—[illegible]

భావనా వేదిక

(3వ పేజీకొరవ)

ఇప్పుడిది ఒక సరదా! మేలే! రెండు ఎండ్రిన్ పొట్లు వేయమని ప్రబోధించలేరా. ఇలాంటి వైఖరులను పత్రికలు విమర్శించక ఎలా వూరుకుంటాయి? విమర్శించడం నేరమనే పద్ధతితో పత్రికాస్వేచ్ఛను హరించివేస్తే అది ప్రజాస్వామ్యమనిపించుకోదు. ప్రభుత్వంకూడా పత్రికలకు రక్షణ కల్పించాలి.

బిల్లుపాడు — ఎం. శ్రీనివాసరావు

ఇంకా ఎంతకాలం?

నాలుగుమాసాలుగా సాగుతున్న ప్రత్యేకాంధ్రోద్యమ మహోద్యమం అణచివేయుటకోసం ఎన్. జి. ఓ. లు నిస్పృహయులై దీక్షిస్తున్నారు. ఈ సరవది సమ్మెను యింకా ఎంతకాలం కొనసాగించాలో అని నిస్పృహ చెందుతున్నారు. కాని అది ఎన్. జి. ఓ. నాయకులకు అర్థమౌతున్నట్లులేదు. 'ఎన్. జి. ఓ. ల సహాయార్థం' అంటూ నిధులు ప్రోగుచేయడం అవమానకరంగాకూడా నాయకులకు తోస్తున్నట్లులేదు. పోరాటం చాలాకాలం జరపవలసివస్తే ఎన్. జి. ఓ. ల జీవితాలేమౌతాయో అని కూడా వారు ఆలోచిస్తున్నట్లులేదు. ఆ సాయకు విద్యార్థులు నిస్పృహాయులైన ప్రభుత్వోద్యోగులు బలి అవుతున్న నేటి పరిస్థితులను ఒక్కసారైనా సింహావలోకనంచేసి, తగు నిర్ణయాలు తీసుకోవడంలేదు.

ఉద్యమంలో స్వార్థపరులు, దండగలు, అవినీతిపరులు చొచ్చుకున్నారు. నాయకత్వ బలహీనతవల్ల లక్ష్యసాధనకు అవకాశాలు సన్నగిల్లుతునాయి. విధ్వంసక చర్యలను అరికట్టగలిగే శక్తి నాయకుల్లో కనిపించడంలేదు. విధ్వంసక చర్యలు ప్రజల హక్కు అయితే, ప్రభుత్వాస్తులను కాపాడటం ప్రభుత్వ కర్తవ్యం. సంఘద్రోహశక్తుల చర్యలను అరికట్టలేని నాయకత్వం ప్రత్యేకరాష్ట్రంలో నైనా ఏ విధమైన పరిపాలన సాగించగలదో మనం వూహించుకోవచ్చు.

దేశం సౌభాగ్యం కావాలంటే, సమానత్వం సాధించబడాలంటే, అభివృద్ధిచెందాలంటే విద్యార్థులు, ఉద్యోగులు, నాయకులు వారివారి బాధ్యతలను గుర్తెరిగి, విధులను నిర్వహించాలి. రెండవ ప్రపంచ యుద్ధానంతరం దెబ్బతిన్న దేశ ఆర్థికస్థితిని దృష్టిలో వుంచుకొని, అప్పటి ఇంగ్లండు ప్రధాని విన్‌స్టన్ చర్చిల్ ప్రజలకు, నాయకులకు 'Tighten your belts and work hard; othewise the country would be doomed" అని విజ్ఞప్తి చేశారు. ఆమాటలిప్పుడు మనం మననం చేసుకోవలసిన అవసరం, ఆచరణలో పెట్టవలసిన ఆగత్యం ఎంతైనా వుంది.

నెల్లూరు — వి. శ్రీనివాసరావు

దీని భావమేమి?

రాష్ట్ర రాజకీయాల్లో తారాజువ్వలాగా పైకివచ్చి, ఆంధ్రోద్యమంలో అందరిదృష్టిని ఆకర్షించిన గూడూరు శాసనసభ్యుడు శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి జనవరి 28, 29 తేదుల్లో నెల్లూరులో జరిగిన విద్యార్థిసభల్లో ప్రసంగిస్తూ, ఫిబ్రవరి 5 తేదీలోగా ప్రత్యేకాంధ్రరాష్ట్రం యివ్వకం జరక్కపోతే 6 తేది తన శాసనసభ్యత్వానికి రాజీనామా చేస్తానని ప్రకటించాడు. కాని యిప్పుడేమో ఆంధ్ర మహాసభద్వారా రాజీనామాలు చేయడం పొరపాటు అంటున్నాడు. ఉద్యమ నాయకత్వం చేపట్టమని కానీ కోరి ఆహ్వానించిన పెద్దలు శ్రీ తెన్నేటి విశ్వనాథం, సర్దార్ లచ్చన్న గార్లను విమర్శిస్తున్నాడు. దీని భావమేమి తిరుమలేశ?

పెదచెర్లోపల్లి — వీరపనేని చెన్నయ్య

హితవు

(3వ పేజీ కొరవ)

నిధికి కూడా దారితీస్తున్నట్లు స్పష్టమౌతున్నది. ప్రభుత్వోద్యోగులకు సహాయం సాకతో జరుగుతున్న యీ నిధుల సేకరణవల్ల తిరిగి [illegible] బాయితీలకు ఏ విధంగా భంగం కలుగుతున్నదో విచారించుకోవలసిన సమయం వచ్చింది. వీరు రాజకీయ నాయకుల వ్యూహంనుండి బయటపడవలసిన సమయం ఆసన్నమైంది.

ప్రభుత్వోద్యోగుల సమ్మె ప్రకటించిన సంకల్పమాత్రాన ఉద్యమం దెబ్బతింటుందన్న భయానికి ఆస్కారంలేదు. ఉద్యమం గ్రామగ్రామానికీ విస్తరించి ప్రజా ఉద్యమంగా రూపొందినప్పుడు ఒకవర్గం సమ్మెను విరమించినందువల్ల రాష్ట్రావతరణ వాయిదాపడదు. నాన్‌గెజిటెడ్ ఉద్యోగులు కొంతరోజులుగా సమ్మె చేస్తున్నారు. ప్రత్యేకాంధ్రరాష్ట్రం ఏర్పడేవరకూ సమ్మె సాగించాలని వీరు తీర్మానించితే సమ్మె విరమణకు అంతులో అవకాశం వుండకపోవచ్చును. సమ్మెను ప్రత్యేకాంధ్ర రాష్ట్ర ఉద్యమంతో ముడిపెట్టడ సమర్థనీయం కాదు. పరిస్థితి పునరాలోచించి సమ్మె కొనసాగించాలన్న నిర్ణయాన్ని నాన్‌గెజిటెడ్ ఉద్యోగులు మార్చుకోగలరని ఆశిస్తున్నాము. ప్రత్యేక రాష్ట్ర సమస్యపై ఉన్నత స్థాయిలో చర్చలు ప్రారంభమైనవి గనుక నాయకులుకూడా ఉద్యోగులను సమ్మె విరమించవలసిందిగా విజ్ఞప్తిచేయవచ్చును. నాన్‌గెజిటెడ్ ఉద్యోగుల సమ్మెవల్లనే రాష్ట్రం రావలసివుంటే, యీపాటికి రావలసివుండెను. నాలుగు మాసాలు ఉద్యమం సాగిన తరువాత నాయకత్వంలో విభేదాలు ఏర్పడి పరిస్థితి విషమిస్తున్నప్పుడు ఉద్యోగుల సమ్మె ప్రారంభించినప్పటి మనస్తత్వంతోనే విషయాలను విచారించడం ఆశ్చర్యంగా వుంది. ప్రజలపట్లగల బాధ్యతలనుకూడా వీరు గుర్తించి నిర్ణయం తీసుకోవాలి."

('ఆంధ్రపత్రిక, సంపాదకీయం- 4 3 73)

ఒక మాట
davp 72/465

"సమస్త ప్రాణులను అర్పించినదే పాటి సోదరునికి లభించాలని అనుకున్న వారేసరయిన నమ్మకం గలవారు."

మహాత్మ గాంధీ.

కుటుంబ నియంత్రణ పాటించి, పిల్లల మధ్య తగిన ఎడం ఉంచాలన్న సందేశాన్ని, దాని ఆవశ్యకత గలవారికి కూడా అందజేసే బాధ్యత విద్యావంతులకు, అన్నీ తెలిసిన వారికీ ఉంది. మొత్తం సంఘ సంక్షేమానికది అవసరం.

కుటుంబ సంక్షేమ కేంద్రాన్ని సందర్శించండి.

Edited, Printed and Published by V. Sree Ramamurthy, at the Zamin Ryot Press, 170, Tipparajuvari Street, Nellore (A. P)